విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



టీవీ రిపోర్టర్లు కావలెను

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శనివారం 05-07-2025 | సంపుటి : 11 | సంచిక : 157 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్

**ప్రతి పేదవాడికి నివాస స్థలం**
**రెండేళ్లలో స్థలం..మూడేళ్లలో ఇల్లు**
**జర్నలిస్టులకు స్థలాలపై మంత్రివర్గ కమిటీ**
**టెక్నాలజీ ద్వారా రెవెన్యూ శాఖలో మార్పులు**
**రెవెన్యూ సమీక్షలో సిఎం చంద్రబాబు**
**వివరాలు వెల్లడించిన మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి**



అమరావతి,జులై 4::వారసత్వ భూములకు సెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రూ.10లక్షల వరకు విలువైన వారసత్వ భూములకు సచివాలయంలో రూ.100 చెల్లించి సెక్షన్ సర్టిఫికెట్లు పొందే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. రూ. 10లక్షలు దాటిన భూములకు రూ.వెయ్యి చెల్లించి సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను ఆగస్టు 2లోగా మంజూరు చేయాలని అధికారుల్ని సీఎం ఆదేశించారు. మెజార్టీ రెవెన్యూ సమస్యలను అక్టోబరు 2లోగా పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. హౌసింగ్ ఫర్ ఆల్‌లో భాగంగా ప్రతీ పేదవాడికి నివాస యోగ్యం అయిన ఇళ్లు ఉండాలని నిర్ణయించామని.. రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో ఇంటి స్థలం.. మూడు సంవత్సరాల్లో ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెవెన్యూకు సంబంధించి పది అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఏడాది కాలంగా రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం సమీక్ష చేశారు. సమావేశం అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ.. పది లక్షల రూపాయలు వరకూ భూమి విలువ ఉంటే సక్సెస్ సర్టిఫికెట్ కోసం గ్రామ సచివాలయంలోనే 100 రూపాయలు ఫీజు చెల్లించి పొందవచ్చన్నారు. 10 లక్షలపైన విలువ ఉంటే వెయ్యి రూపాయలు ఫీజుగా నిర్ణయించినట్లు తెలిపారు. టెక్నాలజీ ద్వారా రెవెన్యూశాఖలో సమూల మార్పులకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రీ సర్వే చేయకుండానే ఫోటోల పిచ్చితో ఇష్టానుసారం చేశారని ఫైర్ అయ్యారు. 200-250 ఎకరాలకు మించకుండా బ్లాక్ సిస్టం పెట్టి చేశారన్నారు. రీసర్వేపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి రివ్యూ చేస్తామన్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పాస్ బుక్ క్యూ ఆర్ కోడ్ అనేది భూమి జీపీఎస్ కూడా చూపుతుందని పేర్కొన్నారు. ఆగష్టు 15న పండగ వాతావరణంలో అందరికీ పాస్ పుస్తకాలు అందిస్తామని ప్రకటించారు. ప్రభుత్వ ప్రైవేటు భూములకు వేర్వేరు రంగులతో మ్యాప్‌లు సిద్ధం చేస్తున్నారని.. అధికారులు ప్రోటోకాల్‌పై ఉండిపోవడంతో అన్ని ఇబ్బందులు వస్తున్నాయన్నారు. మంత్రులు ఎవరు వెళ్లినా ప్రోటోకాల్ రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో ఆయా డిపార్టమెంట్ అధికారులే చూస్తారన్నారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హమీలన్నీ అమలు చేస్తున్నామన్నారు. శ్మశానాలకు స్థలాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు.జర్నలిస్టు హౌసింగ్‌కు పేదల హౌసింగ్‌కు ముగ్గురు మంత్రులతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని.. మంత్రి వర్గ ఉపసంఘంలో రెవెన్యూ, మున్సిపల్, గృహ నిర్మాణ శాఖామంత్రులు ఉంటారని మంత్రి అనగాని తెలిపారు.

# పీ 4 అమలులో కీలక పరిణామం

అమరావతి, జులై 04: పీ-4 అమలులో ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తుంది. అందులో భాగంగా పీ 4 భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 పథకం సమర్థవంతంగా అమలు కావడం కోసం రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పీ -4 అమలు, పర్యవేక్షణ కోసం జిల్లా, నియోజకవర్గ స్థాయి ఛాప్టర్లు ఏర్పాటుకు ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఈ కమిటీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా, నియోజకవర్గం స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. ఇక పీ-4 లోగోను సీఎం చంద్రబాబు ఖరారు చేశారు.ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలు, లక్ష మంది మార్గదర్శకులను గుర్తించేలా లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. పీ-4 అమల్లో బాపట్ల జిల్లా నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అదే విధంగా పీ-4 పథకం అమలుపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యేలు తీసుకు వెళ్లారు.



# వలస కార్మికులంటే రేవంత్ రెడ్డికి అంత చులకనా : కెటిఆర్

హైదరాబాద్: సిగాచి పరిశ్రమ లో జరిగిన బాంబు పేలుడులో మృతదేహాలను కార్డ్ బోర్డ్ పెట్టెల్లో తరలిస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పాశమైలారం పేలుడు ఘటనభయానకఉదంతం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమవారి ఆచూకీ చెప్పా లని కుటుంబసభ్యులు కోరుతున్నారని తెలియజేశారు. ఘటనాస్థలంలో ఎంతమంది ఉన్నారనే దానిపై స్పష్టమైన సమాచారం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కరోనా సమయంలో తమ ప్రభుత్వం వలస కార్మికులను ఆదుకుందని, రాష్ట్రాభివృద్ధిలో వలస కార్మికులు భాగస్వాములని మాజీ సిఎం కెసిఆర్ చెప్పారని పేర్కొన్నారు. వలస కార్మికులకు ఉచితంగా రేషన్, రవాణా, వైద్య చికిత్స అందించామని అన్నారు. ఎస్ఎల్ బిసి ఘటనలో పరిహారం కోసం 8 కుటుంబాలు వేచి చూస్తున్నాయని తెలియజేశారు. వలస కార్మికులంటే సిఎం రేవంత్ రెడ్డికి అంత చులకనగా ఉందా? అని, మరణించిన కార్మికుల కుటుంబాలకు కూడా గౌరవం ఇవ్వరా? అని కెటిఆర్ ప్రశ్నించారు.

# నీట్ యూజీ 2025 ఫలితాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: నీట్ యుూజీ-2025 ఫలితాలను మళ్లీ రిలీజ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టుతిరస్కరించింది. ఓ ప్రశ్నలో తప్పు తలెత్తిన నేపథ్యంలో ఆ ఫలితాలను మళ్లీ ప్రచురించాలని కోరుతూ పిటీషన్ దాఖలైంది. జస్టిస్ పీఎస్ నర్సింహా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై తీర్పునిచ్చింది. రెండు రోజుల క్రితమే ఇలాంటి పిటీషన్‌ను తిర్కసరించినట్లు ధర్మాసనం తెలిపింది. వ్యక్తిగత పరీక్షలతో డీల్ చేయలేదని కోర్టు చెప్పింది. మల్టిపుల్ కరెక్ట్ ఆన్సర్లు ఉన్న విషయాన్ని అంగీకరిస్తామని, కానీ లక్షల మంది రాసిన పరీక్షల్లో జోక్యం చేసుకోలేమని, ఇదేమీ వ్యక్తిగ కేసు కాదు అని, వేల మంది విద్యార్థులు దీని వల్ల ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది.నీట్ యూజీ పరీక్ష పత్రంలో తప్పుడు ప్రశ్న వచ్చిందని, ఆ తప్పును సరి చేసి, మళ్లీ ఫలితాలను రిలీజ్ చేయాలని కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కౌన్సింగ్ ప్రక్రియను ఆపేందుకు స్టే ఇవ్వాలంటూ కోర్టును కోరారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.



# ఆగస్టు 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**నెలరోజులపాటు జరుగనున్న వర్షాకాల భేటీ**

న్యూఢిల్లీ,జులై4: జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. ఆగస్టు 21 వరకు నెల రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల షెడ్యూల్‌కు రాష్ట్రప్రతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలినట్లు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ఆగస్టు 15న స్వాతంత్య దిన వేడుకలు ఉన్నందున 13, 14 తేదీల్లో సమావేశాలు ఉండవని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రవాద దాడిపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. ఈ సమావేశాల్లోనే బీమా సవరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశముంది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 100 శాతానికి పెంచుతున్నట్లు తెలుస్తోంది. బిల్లు ముసాయిదా సిద్ధంగా ఉంది. పహల్గాం ఉగ్రదాడి, ఆ తరువాత చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన విషయాలపై పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్-పాక్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందానికి తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కూడా ఈ సందర్భంగా చర్చించాలని పట్టుబట్టారు.

# వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం.. పవన్ కల్యాణ్ మాస్ వార్నింగ్



ప్రకాశం: వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను పట్టించుకోలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (ఖజీలిజీని ఐజీశ్రీఎజీని) ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రకాశం జిల్లాని అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వెలుగొండ ప్రాజెక్ట్ పనులను నిర్లక్ష్యంగా వదిలి వేశారని విమర్శించారు. గత పాలకులు రౌడీయిజం, గుండాయిజం చేశారని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) ప్రకాశం జిల్లాలోని మార్కాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. మార్కాపురం మండలం నరసింహాపురం వద్ద రూ.1,290 కోట్లతో జల్ జీవన్ మిషన్ పనులకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు.తమ ప్రభుత్వం కక్ష తీర్చుకునేది కాదని... తప్పులు చేస్తే శిక్షించే ప్రభుత్వమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తనకు ఎవరిపైనా కోపం లేదని చెప్పుకొచ్చారు. గొంతులు కోస్తామనే వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడమని హెచ్చరించారు. మళ్లీ అధికారంలోకి ఆ పార్టీ నేతలు ఎలా వస్తారో చూద్దామని చెప్పారు. వైసీపీకి 151 సీట్లు వచ్చి... తాను రెండు చోట్ల ఓడినప్పుడు కూడా వారిని ఎదిరించానని గుర్తుచేశారు. సినిమా డైలాగులు నిజ జీవితంలో బాగుండవని చెప్పుకొచ్చారు. తలదించుకుని పనిచేస్తున్న వారిని రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. సామాన్యులను బెదిరించడం వల్లే వైసీపీకి ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు పవన్ కల్యాణ్.ప్రకాశం జిల్లా నిర్లక్ష్యానికి గురైంది..'నేను ప్రభుత్వ ఉద్యోగి కొడుకును కాబట్టి ప్రకాశం, నెల్లూరుతో సహా ఐదారు జిల్లాలో తిరిగాను. నెల్లూరులో నాకు ఇంటర్‌మీడియట్ సీట్ ఆనం వివేకానంద రెడ్డి ఇప్పించారు. ప్రకాశం జిల్లా అంటే గుర్తుకు వచ్చేది ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు. సైమన్ కమిషన్‌కి ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతుడు ప్రకాశం పంతులు. ప్రకాశం జిల్లాలో అపారమైన ఖనిజాలు ఉన్నాయి. జగన్ హయాంలో అభివృద్ధిలో ఈ జిల్లాని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారు. దశాబ్దాలుగా వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఒంగోలులో రెండు సంవత్సరాలు, కనిగిరిలో ఆరు నెలలు మేము ఉన్నాం. కనిగిరిలో ఫ్లోరైడ్ సమస్యతో అక్కడి నుంచి వెళ్లిపోయాం. జల్ జీవన్ పనులు మొదటి ప్రయారిటీ ప్రకాశం జిల్లాకి ఇచ్చాం. రౌడీలకు, గుండాలకు భయపడితే రాజకీయాలు చేయలేం. 2029లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని.. మీ అంతు చూస్తామని అంటున్నారు... అసలు మీరు అధికారంలోకి రావాలి కదా?. మీరు ఎలా వస్తారో మేమూ చూస్తాం. వ్యక్తిగతంగా నాకు వైసీపీ నేతలపై కక్ష లేదు.

# కేంద్రం సంచలన నిర్ణయం..

**అలాంటి కంటెంట్ చేస్తే జైలుకే..**

న్యూఢిల్లీ: 'తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే' వారు దేశంలో ఎక్కువై పోయారు. ఈ దేశంలో ఉంటూ.. ఈ దేశం తిండి తింటూ.. ఇక్కడ సౌకర్యాలు అనుభవిస్తూ.. పక్క దేశాలకు సపోర్టు చేస్తున్న వారు చాలా మందే ఉన్నారు. సోషల్ మీడియాలో సొంత దేశానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధమైంది. కేంద్ర హోం శాఖ కొత్త పాలసీ తేబోతోంది. ఈ పాలసీ గనుక అమలైతే దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టే వారికి చుక్కలు కనిపించనున్నాయి.ఈ పాలసీలో భాగంగా దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పెట్టే వీడియో, ఇతర కంటెంట్‌ను గుర్తించనున్నారు. వాటిని బ్లాక్ చేయనున్నారు. ఆ కంటెంట్ పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. దేశానికి వ్యతిరేకంగా కంటెంట్ ఉండే వెబ్ సైట్లపై కూడా చర్యలు ఉండనున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలోని అత్యున్నతాధికారులు యాంటీ నేషనల్ పోస్టుల గురించి హోమ్ మినిస్ట్రీకి చెప్పారట. ఈ నేపథ్యంలోనే కేంద్ర కొత్త పాలసీ తేవాలని చూస్తోందట.దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిని, వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తించడానికి కేంద్రం ఓ టీమ్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ టీమ్ దేశ వ్యతిరేక కార్యాకలాపాలపై దృష్టి పెడుతుంది. ఖలిస్తానీ టెర్రరిస్ట్ గురుపత్వంత్ సింగ్ పన్నులాంటి వారి ఖాతాలు కూడా ఇండియాలో బ్యాన్ అవ్వనున్నాయి. ఈ కొత్త పాలసీ కోసం సోషల్ మీడియా కంపెనీలతో పాటు అమెరికా ప్రభుత్వంతో కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.



# సంపాదకీయం

శనివారం 05-07-2025

## సోషలిస్ట్, సెక్యులర్ పదాలు తొలగించాలా..?

భారత దేశం అంటేనే లౌకిక దేశంగా పేరు. ఇపుడా లౌకిక అనే పదాన్నే తీసెయ్యాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయ్. అలాగని ఇది అందరి నుంచీ కాదు.. ఒక సెక్షన్ నుంచి మాత్రమే ఈ తరహా డిమాండ్ వినవస్తోంది. రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు తొలగించాలి దత్తాత్రేయ హ్వాసబెలే. రాజ్యాంగ పీఠికలోని సోషలిస్ట్, సెక్యులర్ పదాలను తొలగించాలని ఖీరూ నేత చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఎమర్జెన్సీ సమయంలో ఈ పదాలను కాంగ్రెస్ బలవంతంగా చేర్చిందని, దీనిపై చర్చ జరగాలని దత్తాత్రేయ హ్వాసబెలే చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, ఆరెస్సెస్ మాస్క్ తొలిగిపోయిందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బీజేపీ, ఆరెస్సెస్.. రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలని చూస్తున్నాయని.. రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. ఇందుకు కొనసాగింపుగా ఉపరాష్ట్రపతి ధన్కర్ సైతం ఇదే వాయిస్ వినిపించారు. రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్, లౌకిక అనే పదాలను జోడించడం సనాతన స్ఫూర్తికి విరుద్ధమని అన్నారాయన. 1975లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన అత్యవసర పరిస్థితి దేశ రాజ్యాంగానికే చీకటి కాలమని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు. సోషలిస్ట్, సెక్యులరిస్ట్ పదాలు ప్రవేశికలో ఉండాలా వద్దా? అనే దానిపై చర్చ జరగాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబెలే చెప్పిన రెండు రోజుల తర్వాత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈ వ్యాఖ్యలు చేయడంతో ఇదో చర్చనీయాంశమైంది. దిగారు. అంతే కాకుండా సనాతన ధర్మానికి విరుద్ధం అన్న కామెంట్లు సైతం చేశారు. సరిగ్గా ఇదే సమయంలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం ఇదే అంశంపై కామెంట్ చేశారు. కేంద్ర వ్యవసాయ మంత్రి అయిన శివరాజ్ సింగ్.. భారతదేశంలో సోషలిజం అవసరం లేదని అన్నారు. లౌకిక వాదం మన సంప్రదాయం కాదని అన్నారు. ఎమర్జెన్సీలో వీటిని చేర్చారనీ.. ఇది అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో భాగం కానే కాదని అన్నారాయన. భారత్ మే సమాజ్ వాద్ కీ జరూరత్ నహీ హై, ధర్మ నిరపేక్ష్ హమార సంస్కృతి కా మూల్ నహి హై.. ఔర్ ఇస్లియే పర్ జరూర్ విచార్ హోనా చాహియే.. అన్నారు. దీనర్థమేంటంటే.. భారతదేశంలో ఈ రకమైన పదాలు మనకు అవసరం లేదని అన్నారు చౌహాన్. కాబట్టి, దీనిపై చర్చించాలి అన్నది ఈ వ్యాఖ్యల సారాంశం. ఒకరకంగా చెబితే.. ఇది ఆర్ఎస్ఎస్ పిలుపునకు పరోక్ష మద్దతుగా భావిస్తున్నారు. లౌకిక వాదం మనది కాదన్న అస్సాం సీఎం హిమంత. ఇక ఇదే అంశంపై మరొక నేత కూడా కామెంట్ చేశారు. ఆయనే.. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ. సోషలిజం, లౌకికవాదం మనవి కావు. పాశ్చాత్య భావనలని, ఈ పదాలకు భారత నాగరికతలో స్థానం లేదని అన్నారు. మీరు కాస్త గట్టిగా ఆలోచిస్తే మన అస్తిత్వ సవాళ్లకే మనం అవకాశమిస్తున్నామని.. ఇదొక చీడ పురుగుగా దేశాన్ని పట్టి పీడిస్తోందని అన్నారు ఉప రాష్ట్రపతి. ఇది వేల సంవత్సరాల నాగరికతను కించ పరుస్తోందని.. ఈ సెక్యులరిజం అన్నది మనదైన సంప్రదాయాన్ని తక్కువ చేసుకోవడం తప్ప మరొకటి కాదని అన్నారు ధన్కర్. ఇది సనాతన ధర్మానికే పూర్తి అవమానకమని కామెంట్ చేశారు ధన్కర్. ఉపరాష్ట్రపతి ధన్కర్ కి రచయిత, మాజీ కర్ణాటక ఎమ్మెల్సీ వీరయ్య రాసిన సంకలనం అంబేద్కర్ సందేశాలు అనే పుస్తకం తొలి కాపీ అందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన్కర్ ఈ కామెంట్లు చేశారు. ఆర్ఎస్ఎస్ అగ్ర నేత నుంచి ఉపరాష్ట్రపతి వరకూ ఈ తరహా కామెంట్లు చేయడంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది కాంగ్రెస్. తర్వాత మురుగన్ మానాడు సభలోనూ పవన్ సరిగ్గా ఇలాంటి సెక్యులరిస్టు కామెంట్లు చేశారు. ఇది గత కొంతకాలంగా భారతదేశంలో వినిపిస్తున్న మాట. ఆ మాటకొస్తే మొన్న పూనేకి చెందిన లా స్టూడెంట్ శర్మిష్ట పనోలీ విషయంలోనూ సరిగ్గా ఇలాగే కామెంట్ చేశారు పవన్. దేశంలో సెక్యులరిజం అంటే అది హిందుత్వ వాదులను అనడానికి మాత్రమే పనికొచ్చే ఒకానొక వెసలుబాటు కాదని కామెంట్ చేశారాయన. ఈ ధోరణి వెనక రాజ్యాంగంలోని ఈ సెక్యులరిస్ట్ పదాలే కారణమన్నది వీరందరి వాదనగా తెలుస్తోంది. 1976లో అత్యవసర పరిస్థితి సమయంలో 42వ రాజ్యాంగ సవరణలో భాగంగా లౌకిక, సోషలిస్ట్ అనే రెండు పదాలను ప్రవేశికలో చేర్చారు. అత్యవసర పరిస్థితి తర్వాత అధికారంలోకి వచ్చిన జనతా ప్రభుత్వం 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేసిన అనేక ఇతర మార్పులను తిప్పికొట్టినప్పటికీ, అది సోషలిస్ట్, సెక్యులరిస్ట్ అనే పదాలను అలాగే ఉంచింది. వాస్తవానికి, 2014లో నరేంద్ర మోడీ నేతృత్వంలో బిజెపి తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత, నాటి బిజెపి అధ్యక్షుడు అమిత్ షా 2015లో పార్టీ లైన్‌ను స్పష్టం చేశారు. నేటి పీఠిక అలాగే ఉండాలని బిజెపి విశ్వసిస్తుంది. దానిని మార్చాల్సిన అవసరం లేదని అన్నారు. బేసిగ్గా చూస్తే ఇప్పటి వరకూ భారత్ కి రక్షణ కవచం ఈ లౌకిక వాదమే. పాకిస్థాన్ లా ఒక మత తత్వ దేశంగా భారత్ మారితే.. దాని విస్తృత రూపం రేపటి రోజున మరొక విధంగా మారే అవకాశం లేక పోలేదు. కానీ బీజేపీ చూస్తుంటే భారత్ ని లౌకిక వాదం నుంచి పక్కకు తప్పించేందుకు తీవ్ర యత్నాలు చేస్తున్నట్టే కనిపిస్తోందని అంటారు రాజ్యాంగ నిపుణులు. ఏం పాకిస్థాన్ మన నుంచి విడిపోయి ఇస్లామిక్ కంట్రీగా మారినపుడు మన దేశం హిందూ దేశం ఎందుకు కాకూడదన్నది రెగ్యులర్ గా సంఘ్ పరివార్ సభ్యులు వేసే ప్రశ్న. వీరి ఆలోచన ప్రకారం భారత దేశం ఇప్పటి వరకూ లౌకిక వాదం, సామ్యవాదం ద్వారా నష్టపోయినట్టుగానే చెప్పాల్సి ఉంటుంది. సోషలిస్ట్, సెక్యులర్ పదాలు తొలగిస్తే ఏం జరుగుతుంది? ఒక వేళ సోషలిస్ట్, సెక్యులర్ అనే పదాలు తొలిగిస్తే ఏం జరుగుతుంది?

# అమెరికా విషయంలో ఆచితూచి అడుగులు

న్యూఢిల్లీ, జూలై 4, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500% పన్నులు విధిస్తామన్న అమెరికా బెదిరింపులపై కేంద్ర మంత్ర జై శంకర్ స్పందించారు. ఈ అంశం భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇంధన భద్రత విషయంలో భారత్ తన నిర్ణయం తీసుకుంటుందని, అమెరికా చర్యలను గమనిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా ఆంక్షలు విధిస్తే భారత్ ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఆంక్షలు కొనసాగుతున్నా రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామనే అమెరికా బెదిరింపులపై భారత విదేశాంగా శాఖ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. వాషింగ్టన్ డీసీలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తున్న దేశాలపై అమెరికా విధించబోయే 500 శాతం దిగుమతి సుంకాలపై ఆందోళనలను వ్యక్తం చేశారు. అమెరికా కాంగ్రెస్ సభ్యుడు లిండ్సే గ్రాహమ్ ప్రవేశపెట్టిన కొత్త బిల్లును దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. “లిండ్సే గ్రాహమ్ ప్రతిపాదించిన బిల్లు అమెరికా కాంగ్రెస్ చర్య అయితే అది భారత ప్రయోజనాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున మేం దానిని గమనించాల్సిందే” అని జైశంకర్ పేర్కొన్నారు. ఇంధన భద్రతల విషయంలో భారత్‌కు ఉన్న ప్రయోజనాలను వేము ఆయనకు (గ్రాహమ్) స్పష్టంగా వివరించాం... ఈ సమస్య ఎదురైనప్పుడు తగిన విధంగా స్పందిస్తాం” అని ఆయన అన్నారు. అమెరికా రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ ఇటీవల ఏబీసీ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ:. “రష్యా నుంచి ఉత్పత్తులు కొంటూ ఉక్రెయిన్‌కు సహాయం చేయకుంటే అప్పుడు మీ ఉత్పత్తులపై 500 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తాం” అని చెప్పారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లును ఆమోదించినట్లు గ్రాహమ్ వెల్లడించారు. ఈ బిల్లుకు ఇప్పటికే 84 మంది సెనేటర్లు సంతకం చేశారు. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు సాగుతున్న వేళ ట్రంప్ బెదిరింపులకు దిగారు. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలైన తర్వాత.. ఆ దేశంపై అమెరికా, పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో రష్యా చమురుకు డిమాండ్ తగ్గిపోవడంతో తక్కువ ధరకే విక్రయించడానికి రష్యా ముందుకొచ్చింది. ఈ చమురును రాయితీపై భారత్ దిగుమతి చేసుకుంటోంది. మే 2025 నాటికి, రోజుకి 1.96 మిలియన్ బ్యారెల్ల రష్యా చమురును భారత్ దిగుమతి చేసుకుంది. ఈ మార్పుతో రష్యా చమురు, భారత మొత్తం ముడి చమురు దిగుమతుల్లో 1 శాతం నుంచి 44 శాతానికి పెరిగింది. ఇది అమెరికాకు అత్యంత ఆందోళనకర విషయం కావచ్చు. కాగా, దీనిపై విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందిస్తూ.. “భారత్–అమెరికా సంబంధాల విషయంలో మేమే నిర్ణయం తీసుకుంటాం.. పాకిస్థాన్ కాదు” అని పేర్కొంటూ ఇటీవల భారత్ పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. కాగా, ఈ బిల్లు అమెరికా పార్లమెంటులో మ దారి తీసే అవకాశమున్నా, భారత్ మాత్రం తన జాతీయ ప్రయోజనాలు, ఇంధన భద్రతల విషయంలో స్పష్టమైన దృక్కోణాన్ని చూపించింది. అమెరికా సరైన దౌత్యపరమైన మార్గాన్ని ఎంచుకుంటుందా? లేక వాణిజ్య యుద్ధానికి దిగుతుందా? అనేది త్వరలో తేలనుంది.


# టూరిస్ట్ స్పాట్ కు కర్రెగట్లు

రాయ్ పూర్, జూలై 4, ఊటీని సందర్శించడానికి దేశవ్యాప్తంగా పర్యాటకులు ఆసక్తి చూపిస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా కూడా సందర్శకులు వస్తూ ఉంటారు. అయితే తెలంగాణ వాసులు ఇకపై వేసవికాలంలోనే కాదు.. ఏ కాలంలో కూడా ఊటీ వెళ్లాల్సిన అవసరం లేదు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఊటీని అందుబాటులోకి తీసుకురానుంది. తెలంగాణలో ఉన్న కర్రెగుట్టల ప్రాంతాన్ని కేంద్రం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయనుంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయినట్టు తెలుస్తోంది. ఇటీవల ఈ ప్రాంతంలో మావోయిస్టులను కేంద్రం ఏరివేసింది. చాలా రోజులపాటు కేంద్ర బలగాలు ఈ ప్రాంతంలో తిష్ట వేశాయి. మావోయిస్టులను భారీ సంఖ్యలో హతమార్చాయి. మంటూ వేసవిలో మావోయిస్టుల ఏరివేతను అత్యంత విజయవంతంగా చేపట్టాయి. దీంతో ఈ ప్రాంతం మావోయిస్టుల నుంచి కేంద్ర బలగాల చేతిలోకి వచ్చింది. ఇక్కడ కొండలు, చెట్లు, జలపాతాలు అద్భుతంగా ఉన్న నేపథ్యంలో.. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఆ దిశగా ప్రణాళికలను రూపొందించినట్టు సమాచారం. కర్రెగుట్టల ప్రాంతంలో వాతావరణం అద్భుతంగా ఉంటుంది. ఒకరకంగా ఇది ఊటీ లాగానే ఉంటుంది. ఊటికి మించిన గుహలు ఎక్కడ ఉన్నాయి. ఇక జలపాతాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అడవులయితే అత్యంత దట్టంగా ఉంటాయి. ఇక్కడ వాతావరణం వేసవిలో కూడా అద్భుతంగా ఉంటుంది. అందువల్లే ఈ ప్రాంతాన్ని తెలంగాణ ఊటీ లాగా మార్చాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది.. దీనికి సంబంధించి కేంద్ర హోం శాఖ మంత్రి కూడా సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతం దట్టమైన అడవి మధ్యలో ఉన్న నేపథ్యంలో పర్యాటకులకు భద్రత కల్పించే బాధ్యత కూడా కేంద్రం తీసుకుంటుందని తెలుస్తోంది. ఇక్కడ అతిపెద్ద సాయుధ బలగాల శిక్షణ కేంద్రాన్ని నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది.. ఇక్కడి వాతావరణం విభిన్నంగా ఉండడం.. మండువేసవిలోనూ చల్లగా ఉండడంవల్ల.. పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కేంద్ర భావిస్తున్నట్లు తెలుస్తోంది..

ఇక్కడ భారీగా రహదారులు నిర్మించాలని.. పర్యాటకులకు అనుకూలంగా ఉండే విధంగా హోటల్స్, రిసార్టులు నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాకుండా ఇతర హంగులు కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది.. ఒకప్పుడు ఈ ప్రాంతం మావోయిస్టులకు పెట్టని కోట కాబట్టి ప్రతి ఐదు కిలోమీటర్ల కు ఒకటి చొప్పున ఫార్వర్డ్ ఆపరేషన్ బేస్ నిర్మించాలని కేంద్రం భావిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ ప్రాంతంలో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర బలగాలు కూడా భద్రత కల్పిస్తాయని సమాచారం. మరికొద్ది రోజుల్లో ఈ ప్రాంతం అభివృద్ధికి సంబంధించి కేంద్రం స్పష్టమైన ఆదేశాలు ఇస్తుందని తెలుస్తోంది.

# చంద్రబాబే.. అందరికి బూచి...

హైదరాబాద్, జూలై 4, తెలంగాణ పాలిటిక్స్‌కి చంద్రబాబు బూచి పట్టుకున్నట్టు అనిపిస్తుంది జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే. ఆ పార్టీ ఈ పార్టీ అని కాకుండా తెలంగాణకు సంబంధించిన నేతలు చంద్రబాబును ఒక సాకుగా చూపిస్తూ తమ రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని వరుసగా స్టేట్‌మెంట్స్ ఇస్తూ వస్తున్నారు. పైకి మామూలు కామెంట్స్‌లా కనిపిస్తున్నా నిజానికి వీటి వెనక ఆయా పార్టీల పెద్ద వ్యూహమే కనిపిస్తోంది అంటున్నారు ఎనలిస్ట్ లు. తెలంగాణకు చెందిన పాలమూరు రంగారెడ్డి ప్రాజక్ట్‌కు 45 టీఎంసీల నీటి కేటాయింపుపై అభ్యంతరం చెబుతున్న ఏపీ మరోవైపు బనకచర్ల కట్టుకుంటామని చెప్పడమేంటని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్రంతో భాగస్వామిగా ఉన్నంత మాత్రాన తెలంగాణకు చంద్రబాబు అన్యాయం చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎంత వరకైనా పోరాడతామని రేవంత్ రెడ్డి సహా మంత్రులు పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో వివరించే ప్రయత్నం చేశారు. ఒకవైపు బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరుగదు, కేవలం వరద సమయంలో గోదావరి మిగులు జలాలను మాత్రమే వాడుకుంటామని చంద్రబాబు చెబుతున్నా తెలంగాణ సీయం మాత్రం పదేపదే బనకచర్లపై అభ్యంతరాలు చెబుతున్నారు. బీఆర్ఎస్ వాదన మరోలా ఉంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ వారు ఏపీ సీఎం చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారు. చంద్రబాబు గోదావరి నీటిని ఏపీకి దోచుకెళ్ళి పోవాలని చూస్తున్నా రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదంటూ ఆ పార్టీ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి లాంటి వాళ్ళు ఘాటుగా స్పందిస్తున్నారు. అంతే కాకుండా ఇటీవల బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఎన్నిక వెనుక చంద్రబాబు ప్రభావం ఉందని ఃఖీూ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారం చేస్తున్నాయి. డీకే అరుణ, ఈటెల రాజేందర్, రాజా సింగ్ లాంటి వాళ్ళను పక్కనబెట్టి చంద్రబాబు అనుకూలుడైన రామచందర్‌రావుకి ఆ పదవి ఎలా ఇస్తారంటూ ప్రచారం జరుగుతోంది. నిజానికి చంద్రబాబు రామచంద్రరావు మధ్య అలాంటి సాన్నిహిత్యం ఉన్నట్టు కనిపించదు. బిజెపి కూడా తెలంగాణలో చంద్రబాబు ముద్ర పడకుండా ఉండడం కోసం తీవ్ర విమర్శలు చేస్తూ వస్తోంది. నాలుగేళ్లు గడిస్తే చంద్రబాబు ఇంట్లోంచి లేవలేడని అలాంటప్పుడు ఆయన ప్రభావం తమపై ఎందుకు ఉంటుందని బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గట్టిగా విమర్శించారు. తమ పార్టీకి అధ్యక్షుడ్ని నియమించాలంటే చంద్రబాబు సాయం తీసుకోవాల్సిన అవసరం లేదని తమ అధిష్టానానికి లేదని కిషన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు వాళ్ళు చెబుతూ వస్తున్నారు. తెలంగాణలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారు : తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితెలంగాణలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని కాంట్రాక్టులు ప్రాజెక్టులు అన్నీ వాళ్ళ చేతుల్లోనే ఉన్నాయని జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆరోపించడం తాజాగా సంచలనమైంది. మంచిగా చెబితే వాళ్ళు మాట వినరని అలాంటి వాళ్లకు నల్లా కనెక్షన్లు, కరెంట్ కనెక్షన్‌లూ కట్ చేయాలని తీవ్రమైన విమర్శలు చేశారాయన. విచిత్రంగా పార్టీలకు అతీతంగా అందరూ చంద్రబాబుని తెలంగాణలో టార్గెట్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. దీని వెనుక తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్ళీ పైకి తీసుకువచ్చి ఓటర్ పోలరైజేషన్ చేయడం కోసం జరుగుతున్న ఒక ప్రయత్నంగా ఎనలిస్టులు చెబుతున్నారు. త్వరలో తెలంగాణలో జిహెచ్ఎంసి లాంటి ఎన్నికలు జరగబోతున్నాయి. అక్కడ సెటిలర్ల ఓట్లు పార్టీల వారీగా చీలిపోయినా తెలంగాణ ఓటింగ్ మాత్రం తమకే దక్కాలని అన్ని పార్టీలు కోరుకుంటున్నాయి. ఇటీవల చంద్రబాబు ఇచ్చిన కొన్ని ఇంటర్వ్యూల్లో తెలంగాణలో పోటీ చేసే అంశంపైన దృష్టి పెడుతున్నట్టు తెలిపారు. దానితో అలర్ట్ అయిన తెలంగాణ పొలిటికల్ పార్టీలు ముందుగానే తెలంగాణ ఓటర్లను తమవైపు ఆకర్షించడం కోసం రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. అందుకే జరుగుతున్న ప్రతి రాజకీయ పరిణామాన్ని చంద్రబాబుతో ముడిపెట్టి లబ్ధి పొందాలని తెలంగాణలోని పొలిటికల్ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఇంకెన్ని మలుపులకు దారి తీస్తాయో చూడాలి.



# బీహార్ ఘట్ బంధన్ తో మజ్లీస్ బంధం

పాట్నా, జూలై 4, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రాకుండా నిరోధించడమే లక్ష్యంగా తమ పార్టీ బీహార్‌లోని ప్రతిపక్ష మహాఘటబంధన్ నాయకులను సంప్రదించిందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం తెలిపారు. తమ రాష్ట్ర పార్టీ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘట్బంధన్ నాయకులను సంప్రదించారని, బీజేపీ, దాని మిత్రదేశాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఆసక్తిని వ్యక్తం చేశారని ఒవైసీ అన్నారు. “మా రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్, మహాఘట్బంధన్‌లోని కొంతమంది నాయకులతో మాట్లాడారు, బీహార్‌లో బిజెపి లేదా ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది” అని ఒవైసీ తెలిపారు. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న ఎంఐఎం 2022లో దాని ఐదుగురు ఎమ్మెల్యేలలో నలుగురులో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తమ పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుందని ఒవైసీ అన్నారు. “వారు (మహాఘట్‌బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే, తాము ప్రతిచోటా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం..” అని ఆయన అన్నారు. అంతకుముందు బీహార్‌లో ఓటర్ల జాబితాల “స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్”ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. “ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య అని, ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది” అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. “ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. ఉత్తమ అంచనాలు కూడా జననాలలో మూడింట ఒక వంతు మాత్రమే నమోదు అయ్యాయని చెబుతున్నాయి. చాలా ప్రభుత్వ పత్రాలు లోపాలతో నిండి ఉన్నాయి” అని ఆయన ఎక్స్‌లో తెలిపారు. అలాంటి ప్రక్రియ నిర్వహించడం వల్ల పేదలు ఓటర్ల జాబితా నుండి తొలగించబడతారని, ఇది వారి రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమేనని కూడా ఆయన వాదించారు.

# కేటీఆర్ ను బుక్ చేసిన అర్వింద్ కుమార్



హైదరాబాద్, జూలై 4,నార్మల్ కేసు కాదు.. ఆ ఒక్క రేసుతో.. సర్కారు కోట్లు లాస్ అయింది. అందుకే.. కేస్ అయింది. స్టేట్ మొత్తం ఇంత డిస్కషన్ నడుస్తోంది. లొట్టపీస్ కేసు అని కేటీఆర్ ఎంత మొత్తుకున్నా.. ఏసీబీ మాత్రం పీస్ పీస్‌గా కేస్‌ని ఒలిచి.. ఒలిచి విచారిస్తోంది. ఇప్పటికే.. ఫార్ములా ఈ–కారు రేసులో కేటీఆర్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది ఏసీబీ. కేటీఆర్ స్టేట్ మెంట్ ఆధారంగా అరవింద్ కుమార్ విచారణ కొనసాగుతోంది. హెచ్ ఎండీఏ అకౌంట్ నుంచి నిబంధనలకు విరుద్ధంగా రూ. 55 కోట్ల నిధుల మళ్లించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన చెప్పిన విషయాల ఆధారంగానే.. ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ని కూడా ప్రశ్నించింది ఏసీబీ. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ఏసీబీ విచారణ చేసింది. 6గంటలపాటు ఆయనను ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఆయన విచారణకు వచ్చారు. ఫార్ములా వ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. గతంలో కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఏసీబీ ఆయనపై ప్రశ్నలు కురిపించినట్టు తెలుస్తోంది. అరవింద్ కుమార్ హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పనిచేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదలాయించినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది. కేటీఆర్ ఆదేశాలతోనే తాను ఫార్ములా–ఈ రేస్ కోసం నిధులు విడుదల చేశానని చెప్పారు ఐఏఎస్ అర్వింద్ కుమార్. ఖాతా నుంచి.. కంపెనీకి నిధుల మళ్లింపులో.. తన ప్రమేయం లేదన్నారు. కేటీఆర్.. స్వయంగా వాట్సాప్ ద్వారా కి నిధులు విడుదల చేయాలని ఆదేశించారన్నారు అర్వింద్ కుమార్. ఇందులో.. తనకెలాంటి వ్యక్తిగత స్వార్థం లేదన్నారు. బిజినెస్ రూల్స్, ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని.. తాను కేటీఆర్‌కు చెప్పానని.. అయినప్పటికీ.. కంపెనీకి వెంటనే నిధులు విడుదల చేయాలని.. మిగతా విషయాలు తాను చూసుకుంటానని చెప్పారని.. అర్వింద్ కుమార్ వెల్లడించారు. మొత్తం.. 45 కోట్ల 71 లక్షల రూపాయల్ని.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ద్వారా.. బ్రిటన్ పౌండ్స్ రూపంలో చెల్లించామన్నారు.. ఈ ఫార్ములా–ఈ రేస్ కేసులో.. అర్వింద్ కుమార్, కేటీఆర్ దోబూచులాట ఆడుతున్నట్లు కనిపిస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే.. కేటీఆర్ ఏమో ఈ వ్యవహారంలో అర్వింద్ పేరు చెబుతున్నారు. ఆయనేమో.. కేటీఆర్ పేరు చెబుతున్నారు. దాంతో.. ఈ ఫార్ములా పంచాయతీ ఇప్పట్లో తెగుతుందా? అనే డౌట్ కొడుతోంది. అసలు.. ఫార్ములా–ఈ రేసు కేసులో ఏం జరిగింది? కేటీఆర్ ఆదేశాల మేరకే ఇదంతా జరిగిందా? లేక.. కేటీఆర్ చెబుతున్నట్లు ఇది అర్వింద్ కుమార్ డెసిషనేనా?

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

హైదరాబాద్, జూలై 4, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు మరో ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేందుకు టీజీపీఎస్సీ సమాయాత్తమవుతోంది. పాఠశాల విద్యాశాఖ పరిధిలో దాదాపు 24 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల (డిప్యూటీ ఈఓ) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు 110 అధ్యాపకులు, 8 పీడీ పోస్టులు సైతం ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ పోస్టుల భర్తీకి త్వరలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు విద్యాశాఖ ఇప్పటికే టీజీపీఎస్సీకి అందించింది. నిజానికి, పాఠశాల విద్యాశాఖ పరిధిలో డిప్యూటీ ఈఓలు, ప్రభుత్వ డైట్, బీఈడీ కళాశాలలు, ఎస్సీఈఆర్టీలోని అధ్యాపకులు, సీనియర్ అధ్యాపకులతోపాటు మొత్తం 134 పోస్టులను టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ 2022లోనే అనుమతి ఇచ్చింది.ఇందులో 24 డిప్యూటీ ఈఓ, 110 అధ్యాపక, సీనియర్ అధ్యాపక పోస్టులు ఉన్నాయి. ఈ 134 పోస్టులతో పాటు తాజాగా దోమలగూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో 8 ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పోస్టులు భర్తీ చేసేందుకు కమిషన్‌కు ప్రతిపాదనలు అందాయి. మొత్తంగా 142 పోస్టులకు త్వరలోనే 5 వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.ఉమ్మడి తెలంగాణ పరిధిలో మొత్తం 72 డిప్యూటీ ఈఓ పోస్టులు ఉండేవి. ఒక్కో రెవెన్యూ డివిజన్‌కు ఒకటి చొప్పున గతంలో కేటాయించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో రెవెన్యూ డివిజన్లు రెండే ఉన్నప్పటికీ.. జనాభా, పాఠశాలలు సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. దీంతో హైదరాబాద్ ఒక్క జిల్లాకే ఏకంగా 12 పోస్టులు రానున్నాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో రెవెన్యూ డివిజన్లు పెరిగాయి. దీంతో 28 పోస్టులను మంజూరు చేయాలని 2 రోజుల క్రితం పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం 33 జిల్లాలకు కలిపి కేవలం 12 డీఈఓ పోస్టులే ఉన్నాయి. అదనంగా మరో 21 పోస్టులను మంజూరు చేయాలనీ ప్రతిపాదనలు చేశారు. మొత్తంగా త్వరలోనే 28 డిప్యూటీ ఈఓ, 21 డీఈఓ పోస్టుల భర్తీకి ప్రకటన రానుంది

# కేసీఆర్ హెల్త్ స్టేబుల్

హైదరాబాద్, జూలై 4, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నట్టుండి అస్వస్థతకు గురై ఆసుపత్రిలో యశోద ఆసుపత్రిలో చేరారు. ఆయనకు జ్వరం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం, సోడియం స్థాయిలు తగ్గడం వంటి సమస్యలు ఉన్నాయని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నప్పటికీ, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర అస్వస్థతతో గురువారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యుల బృందం ఒక అధికారిక హెల్త్ బులిటెన్‌ను విడుదల చేసింది. బులిటెన్ ప్రకారం.. కేసీఆర్ తీవ్ర జ్వరంతో ఆసుపత్రికి వచ్చారు. వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. ఆయనకు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరిగాయని (హై బ్లడ్ షుగర్), అలాగే సోడియం స్థాయిలు గణనీయంగా పడిపోయాయని (తక్కువ సోడియం లెవెల్స్) నిర్ధారించారువైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కేసీఆర్‌కు నిర్వహించిన మిగిలిన అన్ని వైద్య పరీక్షల నివేదికలు సాధారణంగానే ఉన్నాయి. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ, డయాబెటిస్‌ను నియంత్రణలోకి తీసుకురావడానికి.. శరీరంలోని సోడియం స్థాయిలను సమతుల్యం చేయడానికి ఆయనను క్లోజ్ అబ్జర్వేషన్‌లో ఉంచి, నిరంతరం చికిత్స అందిస్తున్నారు. ఆయన వయసు, గతంలో ఎదుర్కొన్న తుంటి గాయం వంటి ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని, వైద్యులు అదనపు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమారుడు కేటీఆర్, మేనల్లుడు హరీశ్ రావు, అలాగే సంతోష్ రావు వంటి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్లారు.కేసీఆర్ అస్వస్థత వార్త




తెలిసిన వెంటనే.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన సోమాజిగూడ యశోద ఆసుపత్రి వైద్యులు, అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కేసీఆర్ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్‌కు అత్యుత్తమ చికిత్స అందించాలని సీఎం రేవంత్ రెడ్డి వైద్యులకు సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అంతేకాకుండా.. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరారు.గత ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయినప్పటి నుంచి కేసీఆర్ ప్రజా జీవితంలో అంతగా చురుకుగా కనిపించడం లేదు. ఆయన గతంలో ప్రదర్శించిన దూకుడు, ఉత్సాహం ప్రస్తుతం తగ్గింది. ఇటీవల వరంగల్‌లో జరిగిన పార్టీ బహిరంగ సభలోనూ ఆయన ప్రసంగం పార్టీ శ్రేణుల్లో మునుపటి ఉత్సాహాన్ని నింపలేకపోయింది. ఇటీవల జరిగిన పరిణామాలు ఆయనను ఎన్నో ఇబ్బందులకు గురిచేశాయి.కేసీఆర్ డ్రీమ్ ప్రాజెక్టుగా భావించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై వస్తున్న తీవ్ర అవినీతి ఆరోపణలు, ప్రాజెక్టులోని కొన్ని భాగాలకు ఇటీవల సంభవించిన నష్టం వంటి అంశాలు ఆయనకు మరింత మానసిక భారాన్ని చేకూర్చాయి. దీనిపై న్యాయ విచారణలు జరుగుతుండటం, ప్రజల్లో దీనిపై పెరిగిన వ్యతిరేకత ఆయన ప్రతిష్టను దెబ్బతీశాయి. గతంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు కూడా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు హాజర య్యారు.ఈ పరిణామాలు, అధికారం కోల్పోయిన తర్వాత ఎదురయ్యే సవాళ్లు, కేసుల భయం, పార్టీని తిరిగి నిలబెట్టుకోవాల్సిన బాధ్యత, గత ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వస్తున్న విమర్శలు వంటివన్నీ కేసీఆర్ ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఆయన త్వరగా కోలుకోవాలని తన పార్టీ కార్యకర్తలు, అభిమానులు కోరుతున్నారు.

# గులాబీలో చీలక ఆనవాళ్లు..

హైదరాబాద్, జూలై 4,బీఆర్ఎస్ లో చీలిక స్పష్టంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత కేటీఆర్ నాయకత్వాన్ని తాను అంగీకరించే ప్రశ్నే లేదని కల్వకుంట్ల కవిత స్పష్టం చేస్తున్నారు. ఓ టీవీ చానల్ కు ఇచ్చిన పాడ్ కాస్ట్‌లో తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నిర్మాణంలో తన పాత్ర ఉందని.. ఇక ముందు కూడా ఉంటుందని.. బీఆర్ఎస్ పార్టీ తనదని కవిత వ్యాఖ్యానించారు. కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె రాజకీయ పయనం విషయంలో ఎంత స్పష్టంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తనను బీఆర్ఎస్ పార్టీకి దూరం చేసే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉంటున్న తన అనుచరుల్ని పార్టీ ఆఫీసులోకి రానివ్వడం లేదన్నారు. కవిత మనుషులకు తెలంగాణ భవన్ లో పనేమిటని ప్రశ్నిస్తున్నారని ఆమె అంటున్నారు. పార్టీలో ప్రస్తుతం తనను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆమె నేరుగానే చెబుతున్నారు. కొత్త పార్టీ ఆలోచనల్లేవు అని బలంగా చెప్పారు కానీ.. బీఆర్ఎస్ పార్టీ తనదేనని అంటున్నారు. పార్టీలో తనకెదురైనా.. ఎదురవుతున్న పరిస్థితులు.. తండ్రి కేసీఆర్ కూడా పట్టించుకోవడం లేదని కవిత పరోక్షంగా చెప్పారు. కేటీఆర్‌తో తనకు మాటలు లేవన్న విషయాన్ని అంగీకరించారు. పార్టీ విషయాలను ఇంటర్నల్‌గా మాట్లాడాలని కేటీఆర్ అంటున్నారని..తాను ఇంటర్నల్ గా మాట్లాడినవన్నీ బయటకు వస్తున్నాయన్నారు. తాను రాసిన లేఖ బయటకు ఎలా వచ్చిందని కవిత .. నేరుగా కేటీఆర్‌ను ప్రశ్నించారు. తనను పార్టీకి దూరం చేసేందుకు ఓ శక్తి బలంగా ప్రయత్నిస్తోందని కవిత అనుమానాలు వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలపై తనపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారం, ట్రోల్స్ గురించి తండ్రి కేసీఆర్‌కు చెప్పానని.. ఈ ట్రోలింగ్ ను ఆపాలని కఠిన చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కవిత చెబుతున్నారు. ఫోన్ ట్యాప్ విషయంలో తన సన్నిహితులకు సిట్ అధికారులు ఫోన్లు చేసి.. వాంగ్మూలం ఇవ్వాలని కోరారన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటుంది కానీ దానికి తన తండ్రి కేసీఆర్ కు సంబంధం ఉందని అనుకోవడం లేదని.. ఆయన గొప్పవారన్నారు. సమయమే అన్నింటికీ జవాబు చెబుతుందన్నారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయన్న వ్యాఖ్యలపైనా పరోక్షంగా ఆ దెయ్యాలు ఎవరో చెప్పుకొచ్చారు. నాయకత్వ రేసులో తాను ఉంటానని కవిత స్పష్టంగా చెబుతున్నారు. కేసీఆర్ తర్వాత కేటీఆరే నాయకుడని ఇప్పటి వరకూ క్యాడర్ అనుకుంటున్నారు. కానీ కవిత మాత్రం తాను కూడా పోటీ పడతానని అంటున్నారు. జాగృతిని బలోపేతం చేయడం వెనుక అదే వ్యూహం ఉందని భావిస్తున్నారు. కవిత పట్టుదల చూస్తుంటే.. బీఆర్ఎస్ లో రానున్న రోజుల్లో పరిస్థితులు అంత సానుకూలంగా ఉండే పరిస్థితులు లేవని భావిస్తున్నారు

# ఫ్రిజ్ ఎందుకు పేలుతుంది..




హైదరాబాద్, జూలై 4, హైదరాబాద్‌లోని సనత్‌నగర్ రాజానగర్ ప్రాంతంలో గురువారం ఫ్రిజ్ పేలిన ఘటన కలకలం రేపింది. ఓ ఇంట్లో ఉన్న రిఫ్రిజిరేటర్ అకస్మాత్తుగా పెద్ద శబ్దంతో పేలిపోవడంతో ఇంట్లో మంటలు చెలరేగాయి. అయితే ఈ ప్రమాదంలో ఎవ్వరికీ ప్రాణాపాయం జరగలేదు. కానీ ఈ ఘటన మనందరికీ ఒక స్పష్టమైన హెచ్చరిక. మన ఇళ్లలో రోజూ నిత్యవసరాల కోసం వాడే ఫ్రిజ్ కూడా ప్రమాదానికి దారి తీయగలదన్న విషయాన్ని ఇది రుజువు చేసింది. భారీ శబ్దం.. ఈ ఘటనలో ఇంటి సభ్యులు తెల్లవారుజామున ఫ్రిజ్ నుంచి గట్టిగా పేలుడు శబ్దం విన్నారని చెప్పారు. వెంటనే అక్కడ మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన వారు వెంటనే ఇంటి నుంచి బయటికి పరుగులు తీశారు. ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందగానే ఫైర్ టెండర్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశాయి. ప్రాథమికంగా అధికారులు ఈ పేలుడు ఫ్రిజ్‌లోని కంప్రెసర్ వల్ల జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. పూర్తి కారణాలు తెలియజేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. ఎలా పేలుతుంది? ఇక్కడ అసలు ప్రశ్న ఎమిటంటే ఫ్రిజ్ ఎలా పేలుతుంది? రిఫ్రిజిరేటర్ అనే పరికరం మనకు రోజూ ఉపయోగపడుతుంటుంది. అది శబ్దం చేయదు, ప్రమాదకరంగా కూడా కనిపించదు. కానీ పక్కాగా ఉపయోగించకపోతే.. అది కూడా ముప్పుగా మారవచ్చు. ముఖ్యంగా కంప్రెసర్ సమస్యలు, గ్యాస్ లీక్, వోల్టేజ్ ఫ్లక్చుయేషన్స్ వల్ల ఫ్రిజ్‌లో పేలుడు సంభవించే అవకాశముంది. కంప్రెసర్ ఓవర్‌హీట్ అయినప్పుడు లేదా గ్యాస్ అధికంగా జమైపోయినప్పుడు, ఏ చిన్న షార్ట్‌సర్క్యూట్ లేదా స్పార్క్ కూడా ప్రమాదానికి దారి తీయగలదు. ఇలా చేస్తే సేఫ్.. ఇలాంటి ప్రమాదాలు నివారించాలంటే కొన్ని భద్రతా చర్యలు తప్పనిసరి. ముందుగా, నాణ్యమైన బ్రాండ్‌కి చెందిన ఫ్రిజ్‌ను మాత్రమే కొనుగోలు చేయాలి. చీప్ బ్రాండ్లు, నకిలీ వస్తువులు లోపభూయిష్టంగా తయారవుతాయి. ఫ్రిజ్‌కు ప్రత్యేకంగా ఒకే ప్లగ్ పాయింట్ కల్పించాలి. మల్టీ ప్లగ్‌లలో టీవీ, వాషింగ్ మెషీన్, మైక్రోవేవ్ వంటివి కలిపి వాడటం ప్రమాదకరం. వోల్టేజ్ సమస్యలు ఉండే ప్రదేశాల్లో స్టాబిలైజర్ వాడటం ఉత్తమం. అదనంగా, ఫ్రిజ్ వెనక భాగం వేడిగా అనిపిస్తే, గ్యాస్ వాసన వస్తే లేదా ఎలక్ట్రిక్ స్పార్కింగ్ వంటివి కనిపిస్తే వెంటనే టెక్నీషియన్‌ను సంప్రదించాలి. ఇంకొంత మంది ఫ్రిజ్‌ను పగటి సమయంలో ఓపెన్ చేస్తూ, రాత్రిళ్లు పూర్తిగా మూసివేస్తూ ఉండటం చూశాం. కానీ దీని వల్ల కంప్రెషర్ నిరంతరం పని చేస్తూ వేడిని ఉత్పత్తి చేస్తుంది. అది ఓవర్ లోడ్ అవడం వల్ల పేలుడు సంభవించే అవకాశం ఉంది. అలాగే ఫ్రిజ్‌లో పదార్థాలను నింపడం వల్ల గాలి ప్రసరణ జరగకపోవడం వల్ల కూడ ఫ్రిజ్ ఓవర్ హీట్ అవుతుంది. ఎప్పటికప్పుడు క్లీనింగ్, సర్వీసింగ్ చేయడం మంచిది. ఈ ఘటనలో మంటలు త్వరగా అదుపులోకి రావడంతో నష్టం తక్కువగా ఉంది. కానీ ఇదే మరొక ఇంట్లో జరిగితే పరిస్థితి భిన్నంగా ఉండేది. ప్రతి ఇంట్లో రిఫ్రిజిరేటర్ ఒక తప్పనిసరి పరికరమైపోయిన ఈ రోజుల్లో, దీన్ని ఎలా వాడాలో తెలుసుకోవడం అత్యవసరం. ఇంట్లో ఉండే చల్లదనం కలిగించే పరికరం.. చెలరేగే మంటలకు కారణమవుతుందా? అనే అనుమానం ఎంత తీవ్రంగా ఉంటుందో.. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అది నిజంగా జరిగే ప్రమాదం. ఫ్రిజ్ వాడకంలో నిర్లక్ష్యం ప్రాణాలకు హానికరమయ్యే ప్రమాదం ఉన్నందున, కుటుంబ సభ్యుల రక్షణ కోసం మేము తీసుకునే ముందు జాగ్రత్తలే మన భద్రతకు బలమైన గోడ. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. చిన్న ఘటనలు, పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఎప్పుడూ ఉంటుంది. అందుకే అప్రమత్తతే అసలైన రక్ష

# కొండా పెత్తనం కోసమేనా

వరంగల్ , జూలై 4,కొండా కుటుంబం పంచాయతీ వరంగల్ లో కొనసాగుతూనే ఉంది. గత కొద్ది రోజులుగా వరంగల్ లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర ఎమ్మెల్యేలకు, కొండా కుటుంబానికి మధ్య పొసగడం లేదు. డైరెక్ట్ వార్ కు దిగారు. దీంతో వరంగల్ లో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో చులకనగా మారిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కొండా మురళి ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన నేతలపై చేసిన కామెంట్స్ కలకలం రేపాయి. పార్టీకి రాజీనామా చేయకుండా వచ్చి పెత్తనం చేస్తున్నారని, గతంలో వీరి వల్ల అనేక మంది అధికారాన్ని కోల్పోయారని కూడా వ్యాఖ్యానించారు. ఈ పంచాయతి కాంగ్రెస్ క్రమశిక్షణ ముందుకు వచ్చింది. క్రమశిక్షణ కమిటీ ఎదుటకు హాజరయిన కొండా మురళి లేఖ రాయడం మరో సంచలనానికి కారణమయింది. ముందే టిక్కెట్లు ప్రకటించుకున్నారా? మళ్లీ వ్యాఖ్యలతో... దీంతో వరంగల్ లోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమావేశమై పార్టీ నాయకత్వానికి లేఖ రాశారు. కొండా మురళి వల్ల పార్టీ పరిస్థితి మరింత దిగజారుతుందని చెప్పారు. సొంత పార్టీ నేతలపై కొండా మురళి చేసిన విమర్శలను కూడా వీడియోలు, పత్రిక క్లిప్పింగ్ లను సమర్పించారు. కొండా మురళి పై చర్యలు తీసుకోవాలని కరారు. బస్వరాజు సారయ్య ఏకంగా కొండా మురళిపై పార్టీ హైకమాండ్ కు లేఖ రాశారు. మరోవైపు తాను గత ఎన్నికల్లో పదహారు ఎకరాలు అమ్మి 70 కోట్ల రూపాయలు ఖర్చు చేశానని కొండా మురళి చేసిన వ్యాఖ్యలు కూడా కలకలం రేపాయి. దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్ తో పాటు పార్టీ హైకమాండ్ కు కూడా కొందరు ఫిర్యాదు చేయడానికి రెడీ అవుతున్నారు. కొండా మురళి దంపతులు పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ ను కలిశారు. తాను బీసీ వర్గానికి చెందిన నాయకుడినని, తాను వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో గెలిపించుకుని వస్తానని కొండా మురళి తర్వాత మీడియా ఎదుట వ్యాఖ్యానించారు. తాను ఎవరికీ భయపడబోనని, తనపై కొందరు కావాలని కుట్ర చేస్తున్నారన్న కొండా మురళి పార్టీ హైకమాండ్ నిర్ణయం తనకు శిరోధార్యం అంటూనే తన కుమార్తె పరకాల టిక్కెట్ ను కోరుకోవడంలో తప్పేముందని ప్రశ్నించారు. అది ఆమె వ్యక్తిగతమని అన్నారు. ఈ నెల 5వ తేదీ లోపు కొండా మురళిపై చర్యలు తీసుకోకుంటే తాము హైకమాండ్ దృష్టికి తీసుకెళతామని వరంగల్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. మొత్తం మీద కొండా ఎపిసోడ్ కొనసాగుతూనే ఉన్నట్లుంది.వరంగల్ కు చెందిన కొండా మురళి ఫ్యామిలీ ఎక్కడ ఉన్నప్పటికీ కాంట్రవర్సీకి కేరాఫ్ గా ఉంది.టాలీవుడ్ హీరోల కుటుంబం పై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నాడు పార్టీని ఇబ్బందుల్లోకి నెట్టాయి. అదే సమయంలో తర్వాత మంత్రులుగా ఉన్న వాళ్లు లంచాలు తీసుకోనిదే ఏ పనిచేయరని చేసిన వ్యాఖ్యలు కూడా సొంత పార్టీలో నేతలకు కన్నెర్రకు కారణమయ్యాయి. ఇక తాజాగా కొండా మురళి చేసిన వ్యాఖ్యలతో మరోసారి కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపింది. సొంత పార్టీ నేతలనే కొండా మురళి లక్ష్యంగా చేసుకుని మాట్లాడారుకొండా మురళి వరంగల్ లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సిగ్గుంటే పార్టీ మారినప్పుడు పదవులుకు రాజీనామాలు చేయాలని చేసిన వ్యాఖ్యలు సూటిగా తగిలిన నేతలు రాజకీయంగా ఇబ్బందులు పడుతున్నారు.

# సికింద్రాబాద్ బోనాలు

## వివిధ శాఖల అధికారులతో పోలీసుల సమీక్ష

సికింద్రాబాద్.. ,ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. అమ్మవారి బోనాల జాతర జయప్రదం చేసేందుకు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. పోలీసు శాఖ తరపున 1500 మంది సిబ్బంది బోనాలు, రంగం కార్యక్రమంలో బందోబస్తు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు, బోనాలతో వచ్చే మహిళలకు మొత్తం ఆరు క్యూ లైన్లు ఏర్పాటు చేసినట్లు అందులో బోనాల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బోనాల ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత తో పాటు సీసీ కెమెరాలు కూడా పెంచినట్లు వెల్లడించారు. ఏడాది కూడా డీజేలకు అనుమతి లేదని, ఫలహారం బండ్లు ఊరేగించేవారు తమను సంప్రదిస్తే వారికి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భక్తుల వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ వసతి కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. జూలై 13 14వ తేదీలలో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రజలు రావాలని ఆహ్వానించారు.



# సాపుదాన పాయసం అంటే ఎవరికి ఇష్టం ఉండదూ చెప్పండి



**-ఉపవాస సమయంలో తక్షణ శక్తిని అందించే ఒక శక్తివంతమైన ఆహారం**

**-కానీ అవి ఎలా వస్తాయో చాలామంది కి తెలియదు.**

**మరి తెలుసుకొందామా...**

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

సాపుదాన పాయసం అంటే ఎవరికి ఇష్టం ఉండదూ చెప్పండి..కానీ అవి ఎలా వస్తాయో చాలామంది కి తెలియదు. మరి తెలుసుకొందామా... సగ్గు బియ్యం (సాపుదాన) అనగానె అదేదో ఒక పంట నుండి వచ్చిందని లేదా మొక్కలకు పండుతుందని అనుకుంటారు చాల మంది. కానీ నిజానికి ఇది కేవలము పరిశ్రమలలో తయారవుతుంది. ఈ సగ్గు బియ్యాన్ని దేశ వ్యాప్తంగా అనేక వంటకాలలో వాడు తుంటారు. కాని సగ్గు బియ్యం తయారయ్యేది కేవలం మూడు రాష్ట్రాలలోనె. మొత్తం ఉత్పత్తిలో తమిళనాడు రాష్ట్రంలో 70 శాతం. మిగతా 30 శాతం కేరళ, ఆంధ్ర ప్రదేశ్ లది. ఆంధ్ర ప్రదేశ్ లో తూర్పు గోదావరి జిల్లాలో సామర్ల కోటకు చుట్టు పక్కల సుమారు ఇరవై అయిదు కిలోమీటర్ల పరిధిలో మొత్తం 40 సగ్గు బియ్యం తయారి మిల్లులున్నాయి. తమిళ నాడులో సుమారు 500 మిల్లులున్నాయి.సగ్గు బియ్యాన్ని ఎలా తయారు చేస్తారు?సగ్గు బియ్యం తయారికి ముడి సరుకు కర్ర పెండలము. దీన్ని భూమిని నుండి త్రవ్వి బయటకు తీసిన 24 గంటల లోపు సగ్గు బియ్యం తయారీ కేంద్రానికి చేర్చాలి. ఆ దుంపలను నీటిలో బాగా శుభ్రంచేసి దానిపై నున్న తొక్కను యంత్రాలతో తొలిగిస్తారు. గతంలో ఈపనిని స్త్రీలు చేసే వారు. తొక్క తీసిన దుంపలను మరొక్కసారి నీళ్ళలో శుభ్ర పరుస్తారు. అప్పుడు ఆ దుంపలను క్రషర్ లో పెట్టి పాలను తీస్తారు. చెరుకు నుండి చెరుకు రసాన్ని తీసే పద్ధతిలోనే ఈ దుంపల నుండి పాలను తీస్తారు. దుంపల నుండి వచ్చిన పాలు ఫిల్టర్ లలోనికి, అక్కడి నుండి సర్క్యులేటింగ్ చానల్స్ లోనికి వెళతాయి. ఈ క్రమంలో – పాల లోని చిక్కని పదార్థం ముద్దలా ఉంటుంది. దానితోనే సగ్గు బియ్యం తయారు చేస్తారు. ఈ పిండిని వివిధ రకాల పరిమాణంలో రంధ్రాలున్న జల్లెడ లాంటి పాత్రలోకి వెళుతుంది. ఆ జల్లెడ అటు ఇటు కదులు తున్నందున ఆ జల్లెడ రంధ్రాలనుండి తెల్లటి పూసల్లాగా జల జలా రాలి పడతాయి. అప్పుడు అవి మెత్తగా వుంటాయి. వాటిని పెద్ద పెనం మీద వేడి చేస్తారు. ఆ తరువాత వాటిని ఆరుబయట ఎండలో ఆర బెడతారు. ఇలా సుమారు 500 కిలోల దుంపల నుండి 100 కిలోల సగ్గు బియ్యం మాత్రమే తయారవుతాయి. ఇది సగ్గు బియ్యం తయారీ విధానం... సగ్గుబియ్యంలో ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి సమృద్ధిగా ఉంటాయి. ఇవి గర్భిణీ మహిళల ఆరోగ్యానికి చాలా మంచివి. గర్భధారణ సమయంలో తల్లి శరీరాన్ని, శిశువు అభివృద్ధిని మెరుగుపరచటానికి సహాయపడతాయి. ఇవి మధుమేహం ఉన్నవారికీ మంచివి, ఎందుకంటే ఇందులో తీపి పదార్థాలు లేకపోవడం వలన ఎలాంటి దుష్ప్రభావాలు లేవు.

# సుపరిపాలనలో పవన్ ఎక్కడ



విజయవాడ, జూలై 4,జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఏడాది గడుస్తున్నా ఇంత వరకూ తన పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశం కాలేదు. జనసేన ఆవిర్భావ సభలో వారిని వేదికపై కలవడమే తప్పించి అడపా దడపా అప్పుడప్పుడు వేర్వేరుగా కలుస్తున్నారు తప్పించి పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు. నియోజకవర్గంలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులతో పాటు ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై కూడా ఫీడ్ బ్యాక్ తీసుకునే ప్రయత్నం చేయకపోవడం ఇప్పుడు జనసేనలో చర్చనీయాంశంగా మారింది. టీడీపీ అధినేత చంద్రబాబు వరసగా పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతూ వారికి కార్యక్రమాలను ఇస్తూ క్షేత్రస్థాయిలో యాక్టివ్ చేస్తుంటే పవన్ కల్యాణ్ మాత్రం ఆ పనికి పూనుకోకపోవడాన్ని కొందరు నేతలే ప్రశ్నిస్తున్నారు. 2024 లో జరిగిన ఎన్నికల్లో జనసేన హండ్రెడ్ పర్సెంట్ సక్సెస్ రేట్ సాధించింది. 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించింది. అయితే అనేక చోట్ల తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జులతో జనసేన ఎమ్మెల్యేలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల వారి మాటలను అధికారులు కూడా వినడం లేదన్న వార్తలు వస్తున్నాయి. నియోజకవర్గంలో ఉన్న నామినేటెడ్ పదవులను కూడా తమ ప్రమేయం లేకుండా టీడీపీ నేతలు భర్తీ చేసుకుంటున్నారని కొందరు నేరుగానే ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యేల నుంచి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అడిగి తెలుసుకుని వాటిని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత పవన్ కల్యాణ్ పైనే ఉంది. . కానీ పవన్ కల్యాణ్ మాత్రం నిత్యం బిజీగానే ఉంటున్నారు. తాను ఒక పార్టీ చీఫ్ అన్న విషయాన్ని మర్చిపోయి ఎమ్మెల్యేలతో టచ్ మి నాట్ గా వ్యవహరిస్తే జరుగుతున్న విషయాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నిస్తున్నారు. కేవలం కొందరు ఇచ్చే ఫీడ్ బ్యాక్ తోనే జనసేనాని ముందుకు వెళితే భవిష్యత్ లో రాజకీయంగా ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎమ్మెల్యేలతో మూడు గంటల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడే తీరిక లేని పవన్ కల్యాణ్ ఇక రాజకీయాలు ఏం చేస్తారని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యేలు ఎవరితో చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని కోరుతున్నారు

# జగన్నాథస్వామికి మంత్రి అనిత ప్రత్యేక పూజలు

విశాఖపట్నం,మహారాణిపేట జగన్నాథ స్వామి వారికి హోం మంత్రి వంగలపూడి అనిత పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆమెకు అధికారులు ఆలయ మర్యాదలతో హోం మంత్రికి ఘన స్వాగతం పలికారు. జగన్నాథ స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజులు చేసారు. స్వామివారు రామ అవతారములో భక్తులకు దర్శినమిచ్చారు. స్వామి వారి దర్శనం అనంతరం పండితులు వేద ఆశీర్వచనం చేసారు. మంత్రి అనితకు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేపారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పది రోజులు దశావతారంలో స్వామివారు ప్రజలందరికీ దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. ప్రతి సంవత్సరం జగన్నాథ స్వామివారిని దర్శించుకోవడం నాకు ఆనవాయితీ. పాయకరావుపేట నియోజకవర్గం పాండురంగ స్వామి ఆలయం నుండి పట్టు వస్త్రాలు సమర్పించే భాగ్యం నాకు దక్కింది. జగన్నాథ స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం నాకు ఎంతో పుణ్యఫలం. ప్రజలందరు సంతోషంగా ఉండాలని స్వామిని ప్రార్థించానని అన్నారు.

# ల్యాండ్ పూలింగ్..కండిషన్స్ అప్లై...

విజయవాడ, జూలై4, పీ రాజధాని అమరావతి కోసం కొత్తగా చేపట్టనున్న భూ సమీకరణకు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాజధాని అభివృద్ధికి సీఆర్డీఏ పరిధిలో చేయనున్న భూ సమీకరణకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూ సమీకరణ (రూపకల్పన, అమలు) నిబంధనలు 2025 గెజిట్లో నిబంధనలను నోటిఫై చేస్తూ ఏపీ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జిఓ నంబర్ 118 జారీ చేశారు. రాజధాని అమరావతి పరిధిలోని 217 చదరపు కిలోమీటర్లు మినహా సి ఆర్ డి ఏ మొత్తం ప్రాంతానికి ఈ నిబంధనలు వర్తిస్తాయి. 2014లో అమరావతికి ప్రకటించిన నిబంధనలను దాదాపుగా తాజా భూసేకరణకు వర్తింపజేస్తున్నారు. విమానాశ్రయాలు, ఓడరేవులు, అన్ని ఇతర అవసరమైన ప్రాజెక్టుల వంటి అవసరమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను నిర్మించడానికి, భూమి సేకరణ విధానం స్వచ్ఛంద పథకంగా రూపొందించారు. ఇది భూ యజమానులు, రాష్ట్రం/అధికార సంస్థ మధ్య పరస్పర ఏకాభిప్రాయం ఆధారంగా ఉంటుంది. ఇది భూమి సేకరణకు ఒక ప్రత్యేకమైన పద్ధతి 'ల్యాండ్ పూలింగ్ పథకం' అమలు చేస్తారు.ల్యాండ్ పూలింగ్ పథకం అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ రూపొందించిన పథకం, భూసేకరణ, పునరావాసం, పునరావాసంలో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కు చట్టం, 2013లోని సెక్షన్ 107 ఒ 108 కింద అనుమతి కారణంగా. ల్యాండ్ పూలింగ్ పథకంలో పాల్గొనే భూ యజమానులు అప్పగించిన కారణంగా, ఒఖ అఖీఆం చట్టం, 2014లోని సెక్షన్ 48(1) కింద రాష్ట్రం/అధికారికి ప్రాతినిధ్యం వహించే కాంపిటెంట్ అథారిటీ ఇచ్చిన అంగీకారంతో అందించిన భూమిలోని టైటిల్ రాష్ట్రం/అధికారానికి అనుకూలంగా బదిలీ కానుంది. ఒఖ అఖీఆం చట్టం, 2014లోని సెక్షన్ 43(4)(జీ) కింద అంగీకరించిన అభివృద్ధి పథకం ప్రకారం, పునర్నిర్మించిన ప్లాట్‌ను అదే ప్రాంతంలో లేదా ఏదైనా ఇతర సమీపంలో భూమి యజమానికి అనుకూలంగా కేటాయించనున్నారు. చట్టంలోని సెక్షన్ 43(5) ఒ (6) ప్రకారం ల్యాండ్ పూలింగ్ పథకం కోసం ఏదైనా ప్రాంతం ఉద్దేశ్యాన్ని ప్రభుత్వమే గుర్తించి తెలియజేస్తే, అథారిటీ ఆమోదం అవసరం లేదు.కమిషనర్ ల్యాండ్ పూలింగ్ పథకాన్ని కొనసాగించడానికి అథారిటీని గుర్తించి ఆమోదం పొందిన తర్వాత, కమిషనర్/ అధికారి చట్టంలోని సెక్షన్ 55(4) కింద తన ఉద్దేశ్యాన్ని ప్రకటించడానికి నోటిఫికేషన్ ఎలో సూచించిన ఫార్మాట్‌లో సెక్షన్ 55(5) కింద అభ్యంతరాలను ఆహ్వానించారు.

– పురపాలక శాఖ పట్టా భూములు మెట్ట భూములైతే అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో ఎకరానికి 1000 గజాల నివాస స్థలంతో పాటు 250 గజాల కమర్షియల్ ప్లాట్ ఇస్తారు.

– జామ, నిమ్మ, సపోటా వంటి పండ్ల తోటలున్న భూములకు లక్ష రూపాయలు చొప్పున కేవలం ఒక్కసారి పరిహారం చెల్లిస్తారు.

– జరీబు భూములు ఇచ్చే వారికి ఎకరానికి 1000 చదరపు గజాల నివాసం స్థలంతో పాటు 450 చదరపు గజాల కమర్షియల్ ప్లాట్ స్థలం

ఎసైన్డ్ భూములకు, శివాయ్ జమేదార్స్, అభ్యంతరం లేని, అభ్యంతరం ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేస్తున్న వారికి కేటగిరీల వారీగా వేర్వేరు ప్యాకేజీలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

– ఒకవేళ పట్టా భూములు 1954 కి ముందు, ఆ తర్వాత ఎసైన్ చేసిన భూములు, మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధులు, రాజకీయ బాధితుల భూములకు మాత్రమే కౌలు చెల్లిస్తారు. మిగతా కేటగిరీల భూములకు ఎలాంటి కౌలు చెల్లించరు.

– మెట్ట భూములకు తొలి ఏడాదికి ఎకరానికి రూ.30 వేలు, జరీబు భూములకు రూ.50 వేల చొప్పున కౌలు చెల్లిస్తారు. రెండో ఏడాది నుంచి ముందు ఏడాది ఇచ్చిన దాంట్లో ఏటా 10 శాతం అధికంగా చెల్లిస్తారు. అనధికారిక లేఅవుట్లలోని స్థలాలకు 65 శాతం పరిహారం గానీ, గరిష్టంగా 500 చదరపు గజాల భూమి గానీ పరిహారంగా ఇస్తారు. సీఆర్‌డీఏ/డీటీసీపీ లేదా వీజీటీఎం–ఉడా అనుమతితో వేసిన లేఅవుట్లతో పాటు గ్రామకంఠం, అగ్రహారం, అబాది, విలేజ్ సైట్‌లను తాజా భూ సేకరణ నుంచి మినహాయిస్తారు. బలహీనవర్గాల కోసం ఇళ్లు నిర్మించిన కాలనీలను, విస్తరించిన గ్రామ కంఠాలను మినహాయిస్తారు. అయితే భూసమీకరణ నిర్ణయం ప్రకటించే నాటికి ఉన్నవాటినే పరిగణనలోకి తీసుకుంటారు. భూములు తీసుకునే గ్రామాల్లోని వ్యవసాయ కూలీలు, భూమి లేని నిరుపేదలకు నెలకు రూ.5 వేల చొప్పున 10 సంవత్సరాల పాటు పింఛను ఇస్తారు.

# కొత్త స్ట్రాటజీలో జగన్

విజయవాడ, జూలై 4, వైసీపీ అధినేత వైఎస్ జగన్ వేగం పెంచారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావడంతో ఇక జనంలోకి వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. అలాగే కొత్త నేతలకు కూడా అవకాశం కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారిని ఇక పార్టీలోకి తిరిగి తీసుకోకుండా వారి స్థానంలో యువనేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగానే నిన్న జరిగిన పార్టీ యువజన విభాగం నేతలతో జరిగిన సమావేశంలో మంచి నేతలను గుర్తించి పార్టీలోకి తీసుకు రావాలని అనడం కూడా అందులో భాగమేనని అంటున్నారు. కొన్ని నియోజకవర్గాలలో ఇప్పటి వరకూ ఇన్ ఛార్జులను నియమించకపోవడంతో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది.వైసీపీ ఖచ్చితంగా ఈ సారి అధికారంలోకి వస్తుందని భావిస్తున్న జగన్ అందుకు అనుగుణంగా కార్యకర్తలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు. యువజన విభాగాన్ని పటిష్టం చేయడంతో పాటు పార్టీ అనుబంధ విభాగాలను కూడా మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. కేసులకు భయపడి వెనుకంజ వేయవద్దని పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని భరోసా ఇస్తూ ఇక ఎఫెన్స్ లో వెళ్లేందుకు జగన్ నిర్ణయించుకుంటున్నట్లు తెలిసింది. అందుకే యువకులతో పాటు విద్యార్థి విభాగాన్ని కూడా బలోపేతం చేయడంతో పాటు మహిళ విభాగాన్ని కూడా మరింతగా శక్తిమంతం చేసి అధికార పార్టీకి కంటి మీద కునుకు లేకుండా చేయాలన్న యోచనలో ఉన్నారు.. త్వరలోనే వైఎస్ జగన్ వైసీపీ విద్యార్థి విభాగం, మహిళ



విభాగం నేతలతో కూడా సమావేశం అయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరొక వైపు జగన్ తాను స్వయంగా సమస్యలపై జిల్లాలను పర్యటిస్తూ పార్టీకి మరింత హైప్ తేవాలని ప్రయత్నిస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా ఏ వర్గాన్ని దూరం చేసుకోకుండా దగ్గరకు తీసుకునే యత్నంలోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. గుంటూరులో మిర్చిరైతులు, పొదిలిలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కోసం వెళ్లి వారితో మాట్లాడిన జగన్ తాజాగా ఈనెల 9న చిత్తూరు జిల్లా మామిడి రైతులతో కూడా సమావేశం కానున్నారు. ఇలా జిల్లా పర్యటనలతో పాటు మరొకవైపు పార్టీ అనుబంధ విభాగాలపై కూడా ఫోకస్ పెట్టారు. వైసీపీ సోషల్ మీడియా వింగ్ ను కూడా బలోపేతం చేసే దిశగా జగన్ ప్రయత్నాలు ప్రారంభించారు. సోషల్ మీడియా వారియర్స్ పై అక్రమ కేసులు పెడుతున్నారని, అయినా బెదరకుండా పనిచేసిన వారికి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతూ వస్తున్నారు. వైసీపీకి సోషల్ మీడియా బలం ఎక్కువ అన్న నేపథ్యంలో ఇటీవల అక్రమ కేసులతో కొంత వెనకబడి ఉండటాన్ని గమనించిన జగన్ ఆ దిశగా వారికి ధైర్యాన్ని కల్పించి, కేసులు వస్తే తాము అండగా ఉంటామని చెబుతున్నారు. మొత్తం మీద పార్టీ నేతలపై జగన్ ఆధారపడకుండా ఇక అనుబంధ విభాగాలను బలోపేతం చేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు కనపడుతుంది.

# రాయచోటిలో స్లీపర్ సెల్స్...

కడప, జూలై 4, అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాలపై దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీ అనే ఇద్దరు ఉగ్రవాదులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి పేలుడు పదార్థాలు, మూడు నగరాల మ్యాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు 'అలూమా' అనే సంస్థకు చెందినవారని, దేశంలో పేలుళ్లకు కుట్ర పన్నారని డీఐజీ తెలిపారు. ఈ కేసులో వారి కుటుంబ సభ్యుల పాత్రపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. అసలు ఈ ఉగ్రవాదుల వెనుక ఎవరున్నారు?అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఉగ్రవాదుల స్థావరాల ఏర్పాటు అంశం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై తాజాగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కీలక సమాచారం వెల్లడించారు. పోలీసులు ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్నారని ఆయన తెలిపారు. తమిళనాడు ఐబీ పోలీసులు.. అబూబకర్ సిద్ధిఖీ, మహ్మద్ అలీ అనే ఇద్దరు ఉగ్రవాదులను రాయచోటిలో అరెస్టు చేశారు. 'అలూమా' అనే ఉగ్రవాద సంస్థకు చెందిన వీరు దేశంలోని మూడు నగరాల్లో పేలుళ్లకు కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసుకి సంబంధించి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ.. రాయచోటిలో నిందితులకు సహకరిస్తున్న వారిపై విచారణ చేస్తున్నామని చెప్పారు. దాదాపు 50 ఐఈడీలు (పేలుడు పదార్థాలు) తయారు చేసేందుకు కావాల్సిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఐసిస్, అలూమా సంస్థలు ఒకే విధమైన ఆలోచనలతో పనిచేస్తాయని ఆయన అన్నారు. అలూమా అనేది దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఉగ్రవాద సంస్థ అని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు పోలీసులు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు కొనసాగుతోందని డీఐజీ పేర్కొన్నారు. రాయచోటిలో కొత్త వారిని చేర్చుకుని, వారికి శిక్షణ ఇచ్చినట్లు ఇప్పటివరకు నిర్ధారణ కాలేదని ఆయన స్పష్టం చేశారు.పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై విచారణ చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కేసుపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. '20 ఏళ్లయినా చట్టం నుంచి తప్పించుకోలేరనడానికి ఇది నిదర్శనం" అని డీఐజీ అన్నారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో ముష్కర మూకల భరతం పడుతోన్న దర్యాప్తు సంస్థలు.. పలు కుట్రలను భగ్నం చేస్తున్నారు.ఉగ్రవాదుల కుటుంబ సభ్యులకు పేలుడు పదార్థాల గురించి తెలుసా? లేదా? అనే విషయంపై అనుమానాలు ఉన్నాయని డీఐజీ తెలిపారు. వారికి తెలిసే చేశారా లేదా అనేది విచారణలో తెలుస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక నైపుణ్యం కలిగిన ఈ ఉగ్రవాదులు రాయచోటిలో స్థిరపడిన తర్వాత.. 2013 బెంగళూరు మల్లేశ్వరంలో జరిగిన పేలుళ్లలో వీరి ప్రమేయం ఉందని ఆయన చెప్పారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలతో పాటు ఫ్యూయల్ ఆయిల్ కలిపిన అమ్మోనియం నైట్రేట్, గన్ పౌడర్‌లు, దేశంలోని మూడు ప్రధాన నగరాలు, రైల్వే నెట్‌వర్క్‌ల మ్యాప్‌లు దొరికాయని ఆయన వివరించారు.అబూబకర్ సిద్ధిఖీ భార్య షేక్ సైరాభాను, మహ్మద్ అలీ భార్య షేక్ షమీమ్‌లపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో వారిని కడప కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కేసుకి సంబంధించి పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# మళ్లీ వైసీపీ గూటికి విజయసాయి



నెల్లూరు, జూలై 4,వైసీపీలోకి విజయసాయిరెడ్డి వస్తారా? అందుకు అవసరమైన చర్చలు సాగుతున్నాయా? జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసారా? విజయసాయిరెడ్డి సైతం మొగ్గు చూపారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల పార్టీ ముఖ్య నేత జగన్మోహన్ రెడ్డి వద్ద ఇదే విషయాన్ని ప్రస్తావించినట్లు తెలుస్తోంది. పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉందని.. విజయసాయి రెడ్డి లాంటి నేత ఉంటే బాగుంటుందని.. విజయసాయిరెడ్డిని పార్టీలోకి పెద్దమంటూ ఆయన ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. అయితే సాయి రెడ్డి వస్తే తనకు ఎటువంటి అభ్యంతరం లేదని జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఒకవేళ విజయసాయిరెడ్డి వైసీపీలోకి వస్తే అది సంచలన అంశంగా మారనుంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంతో విజయసాయి రెడ్డికి సుదీర్ఘ అనుబంధం ఉంది. ఆ కుటుంబ ఆడిటర్ గా ఉండే విజయసాయిరెడ్డి జగన్మోహన్ రెడ్డికి దగ్గరయ్యారు. ఆయన పరిశ్రమలకు సంబంధించి అన్ని కార్యకలాపాలను చూసుకునేవారు. అందులో భాగంగానే జగన్ పై వచ్చిన అవినీతి కేసుల్లో కూడా విజయసాయిరెడ్డి నిందితుడిగా మారారు. జగన్మోహన్ రెడ్డి తో పాటు 16 నెలల పాటు జైలు జీవితం కూడా అనుభవించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు, ఆ పార్టీ విస్తరణ, కేంద్ర పెద్దలతో సాన్నిహిత్యం, పార్టీని అధికారంలోకి తీసుకుని రావడం వెనుక విజయసాయిరెడ్డి కృషి ఉంది. అయితే 2024 ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత విజయసాయిరెడ్డి అనూహ్యంగా పార్టీకి గుడ్ బై చెప్పారు. అయినా సరే ఎక్కడా జగన్మోహన్ రెడ్డి పై వ్యతిరేకంగా మాట్లాడలేదు.వైయస్సార్ కాంగ్రెస్( పార్టీ సైతం విజయసాయి రెడ్డికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చింది. 2014లో 67 సీట్లతో గౌరవప్రదమైన ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. దీంతో తొలి రాజ్యసభ పదవిని దక్కించుకున్నారు విజయసాయిరెడ్డి. అది మొదలు కేంద్ర పెద్దలతో సాన్నిహిత్యం పెంచుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ తో పాటు జగన్మోహన్ రెడ్డి కోసం కేంద్ర పెద్దలకు సాగిలాలు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా విజయసాయిరెడ్డి ప్రాధాన్యం పెరిగింది. పార్టీతో పాటు ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించారు. అయితే అనూహ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర పెరిగి.. విజయసాయిరెడ్డి ప్రాధాన్యతను తగ్గించారు. ఒకానొక దశలో పార్టీకి గుడ్ బై చెబుతారన్న క్రమంలో మళ్లీ దగ్గరకు తీసుకుని నెల్లూరు పార్లమెంట్ సీటు ఇచ్చారు. అయితే అక్కడ విజయసాయి రెడ్డికి ఓటమి ఎదురైంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలా రకాల కేసులు విజయసాయిరెడ్డికి ఎదురయ్యాయి. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జగన్ చుట్టూ విజయసాయి రెడ్డికి వ్యతిరేకంగా కోటరి పెరిగింది. దీనిని తట్టుకోలేక పోయారు విజయసాయిరెడ్డి. ఒకవైపు కేసులు ఎదురు కావడం.. ఇంకోవైపు ప్రాధాన్యత తగ్గడంతో పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇకనుంచి ఏ పార్టీలో చేరనని.. వ్యవసాయం చేసుకుంటానని చెప్పుకొచ్చారు. కానీ తరచూ రాజకీయ వ్యాఖ్యానాలు చేస్తూ.. తనలో ఇంకా రాజకీయ ఆసక్తి తగ్గలేదని సంకేతాలు పంపారు.తొలుత విజయసాయిరెడ్డి బిజెపిలో చేరుతారని పెద్ద ఎత్తున ప్రచారం నడిచింది. కానీ అటువంటిదేమీ జరగలేదు. అయితే వైసిపి హయాంలో జరిగిన కేసులకు సంబంధించి వాంగ్మూలం ఇచ్చారు ప్రత్యేక దర్యాప్తు బృందం ఎదుట. దీనిపై జగన్మోహన్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు కూడా. అయినా సరే విజయసాయిరెడ్డి జగన్ విషయంలో ఎటువంటి విమర్శలు చేయలేదు. అయితే ఇప్పుడు విజయసాయిరెడ్డిని పార్టీలోకి తెస్తే బాగుంటుందన్న సీనియర్ నేతల అభిప్రాయాన్ని జగన్ ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విజయసాయిరెడ్డి తో వైసీపీ కీలక నేత చర్చలు జరుపుతున్నారని.. త్వరలో ఆయన రావడం ఖాయమని వైసిపిలో ప్రచారం జరుగుతుంది. ఒకవేళ ఆయన కానీ వైసీపీలోకి వస్తే ఇదో సంచలన అంశంగా మారే అవకాశం ఉంది.

# జగన్ తోనే వంశీనా...

విజయవాడ, జూలై 4, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లభనేని వంశీ జైలు నుంచి బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. సుమారు 138 రోజుల అనంతరం ఆయనకు జైలు నుంచి విముక్తి లభించింది. ఆయనపై నమోదైన 11 కేసులకు సంబంధించి.. బెయిల్ లభించింది. దీంతో నిన్ననే ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. జైలు బయట మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ ఎమ్మెల్సీ తలశీల రఘురాం ఆత్మీయంగా స్వాగతం పలికారు. భారీ కాన్వాయ్ నడుమ విజయవాడలోని నివాసానికి చేరుకున్నారు వల్లభనేని వంశీ మోహన్. మరోవైపు ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డిని కలుసుకున్నారు వంశీ. ఆయన వెంట భార్య పంకజశ్రీ కూడా ఉన్నారు. ఈరోజు తాడేపల్లి లోని జగన్ నివాసానికి వచ్చి కలిశారు. ఈ సందర్భంగా జైలు జీవితం, తాజా పరిణామాలపై ఆయనతో మాట్లాడారు.2019 ఎన్నికల్లో టిడిపి( నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వల్లభనేని వంశీ మోహన్ అనూహ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. అలా వెళ్లిన నాటి నుంచి చంద్రబాబుతో పాటు లోకేష్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. నిత్యం అనుచిత వ్యాఖ్యలతో రాజకీయ సంచలనాలకు కేంద్ర బిందువు అయ్యారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కొద్ది రోజులపాటు గ్యాప్ వచ్చింది. నియోజకవర్గానికి దూరంగా ఉండిపోవాల్సి వచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో వల్లభనేని వంశీ మోహన్ గతంలో చేసిన వ్యాఖ్యలపై వరుసగా కేసులు నమోదయ్యాయి. దీంతో పోలీసులు ఫిబ్రవరి 17న వల్లభనేని వంశీ మోహన్ ను అరెస్టు చేశారు. ఆయన అరెస్టు జరిగిన తర్వాత జగన్మోహన్ రెడ్డి నేరుగా జైలుకు వెళ్లి పరామర్శించారు.


# యువతలో విపరీతమైన చెమటతో ఈ రోగాలకు లింక్.. జాగ్రత్త!



అధిక చెమట... దీనిని హైపర్ హైడ్రోసిస్ అంటారు. ప్రస్తుతం భారతీయ యువతను ఎక్కువగా ఈ సమస్య ప్రభావితం చేస్తుంది. అయితే ఇది రెండు రకాలుగా ఉంటుందని ఒకటి జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి వచ్చే ప్రాథమిక హైపర్ హైడ్రోసిస్ అయితే రెండవది వైద్య పరిస్థితుల కారణంగాను, మందుల కారణంగానూ కలుగుతున్న హైపర్ హైడ్రోసిస్ అని చెబుతున్నారు. అయితే అధికచెమట ఇది సాధారణమైన సమస్యగా కనిపించినప్పటికీ అనేక అనారోగ్య పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అధిక చెమటకు అనారోగ్యాలకు లింక్ అధికంగా చెమట పోయడానికి, మన శరీరంలో ఇతర అనారోగ్య సమస్యలకు ఒక లింకు ఉంటుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్న వారిలో అధికంగా చెమట పట్టడం సర్వసాధారణంగా కనిపిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారిలో రాత్రిపూట చెమట పోస్తుంది. ఇక హైపర్ టెన్షన్ తో బాధపడుతున్న వారిలోనూ అధిక చెమట సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఆందోళన మరియు ఒత్తిడితో కూడుకున్న జీవితం గడిపేవారిలోనూ అధిక చెమట సమస్య కనిపిస్తుంది. ఈ కారణాలతోనూ అధిక చెమట కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు కూడా అధిక చెమట సమస్యను ఎదుర్కొంటారు. హార్మోనల్ ఇన్ బాలన్స్ తో బాధపడేవారు అధిక చెమట సమస్యను ఎదుర్కొంటారు. థైరాయిడ్ గ్రంధి ఎక్కువ హార్మోన్లను విడుదల చేసినప్పుడు కూడా అధిక చెమటకు దారితీస్తుంది. ఇక కొన్ని రకాలైన మందుల దుష్ప్రభావాలు అధిక చెమటకు కారణమవుతాయి. నొప్పి నివారణ మందులు వాడుతున్నప్పుడు అవి అధిక చెమటకు కారణంగా మారుతాయి5 అధిక చెమటతో పాటు ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త అంతేకాదు మన శరీరంలో కొన్ని రకాల క్యాన్సర్ల కారణంగా కూడా రాత్రి వేళల్లో చెమటలు పట్టే అవకాశం ఉంటుంది. కనుక అధిక చెమట విషయాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. అధిక చెమటతో పాటు ఇతర లక్షణాలు కూడా కనిపిస్తున్నప్పుడు అసలే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. తగిన వైద్య చికిత్సలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. యువత .. బీ కేర్ ఫుల్ సాధారణంగా విపరీతమైన చెమట అనేది అనారోగ్య కారణాలతోనో, వ్యాధి వలననో సంభవించకపోయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో వ్యాధి పరమైన కారణాలు ఉంటాయి కాబట్టి ఈ సమస్య విషయంలో జాగ్రత్తగా ఉండడం అవసరం. ముఖ్యంగా యువత ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా ఇందుకు గల కారణాలు తెలుసుకుని జాగ్రత్త పడాలి.

# పొద్దున్నే లేవగానే మీ పిల్లలు సోషల్ మీడియాలో మునిగిపోతున్నారా? అయితే హెచ్చరిక!

భారతీయ యువతలో ఆరోగ్యకరమైన దినచర్య పోయింది. ప్రస్తుతం అనారోగ్యకరమైన దినచర్య కొనసాగుతుంది. ఉదయం నిద్ర లేవడం తోనే ఫోన్ పట్టుకోవడం, సోషల్ మీడియాలో మునిగిపోవడం, ట్విట్టర్ పోస్టులు, తినిబబిజీణతీజీఎ పోస్టులు, రీల్స్ చూడడం, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ లను ఫాలో అవడం ఇలాంటి అనారోగ్యకరమైన అలవాట్లు నేటి యువత జీవితం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఉదయాన్నే సోషల్ మీడియా.. రోగ గ్రస్తమవుతున్న యువత ఫలితంగా ప్రతిరోజు ఉదయం చేయవలసిన పనులేవీ యువత చేస్తున్న పరిస్థితి కనిపించడం లేదు. కాసేపు శారీరక వ్యాయామం కానీ, సమయానికి అల్పాహారం గాని చేస్తున్న పరిస్థితి లేదు. ఏ సమయానికి నిద్ర పోతున్నారు? ఏ సమయానికి నిద్ర లేస్తున్నారు? అనేది కూడా తెలుస్తున్న పరిస్థితి లేదు. అడ్డదిడ్డమైన జీవనశైలి కారణంగా యువత చిన్న వయసులోనే అనారోగ్యం బారిన పడుతోంది. యువతను మార్చటంలో తల్లిదండ్రులది, అధ్యాపకులది కీలకపాత్ర యువతలో అనారోగ్యానికి ప్రధాన కారణం ప్రస్తుతం పెరిగిపోయిన సోషల్ మీడియా పిచ్చి అని కూడా చెప్పవచ్చు. అయితే సోషల్ మీడియాని ఎక్కువగా వినియోగించే యువతను ఆ అలవాటు నుంచి నిదానంగా మార్చాలి. అందులో మంచి వాటిని ఎంపిక చేసుకోవడంలో, ఆరోగ్యానికి దోహదం చేసే కంటెంట్ ను చూడడానికి, వాటిని అనుసరించడానికి ప్రేరేపించడం లో తల్లిదండ్రులు, కళాశాలలోని అధ్యాపకులు వారికి సహకరించాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలోనూ అలవాటు చెయ్యాల్సిన కంటెంట్ ఇదే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ లు ప్రతిరోజు తమ రోజువారి అలవాట్లను పంచుకుంటారు. వీటిని మిలియన్ల మంది అనుసరిస్తూ ఉంటారు. ప్రధానంగా యువత వీరిని అనుసరిస్తారు. అయితే యువత అనుసరించేవారు ముఖ్యంగా వారికి ఒక నియమిత జీవనశైలిని అలవాటు చేసే కంటెంట్ ను అందించే సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స ర్స్ అయితే బాగుంటుంది. అటువంటి వాటిని చూడడానికి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే పిల్లలలో ఆరోగ్యం పైన శ్రద్ధ పెరుగుతుంది.సోషల్ మీడియాకు అడిక్ట్ అయితే దీర్ఘకాల దుష్ప్రభావాలు అలా కాకుండా వాళ్ళు ఏం చూసినా పట్టదు అన్నట్టు వ్యవహరిస్తే చివరికి యువత అనారోగ్యం బారిన పడాల్సి వస్తుంది. ఇది వీరి ఆరోగ్యం పైన దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తుంది ఉదయాన్నే సోషల్ మీడియా చూడటం వల్ల వీరిపైన విపరీతమైన ఒత్తిడి, ఆందోళన పెరుగుతుంది . నిద్ర లేచిన వెంటనే సోషల్ మీడియా ఉపయోగించటం వల్ల వీరికి నిద్ర భంగం కూడా కలుగుతుంది. ంశ్రీబనీయువత సోషల్ మీడియా అలవాటుపై జాగ్రత్త సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడపటం వలన బయట ప్రత్యక్ష సంభాషణలు తగ్గిపోయి సంబంధాలు దెబ్బతింటాయి. ఇక సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపితే రోజంతా మనం చేయాల్సిన పనుల పైన దృష్టి కూడా తక్కువ అవుతుంది. కనుక యువతను ఈ అలవాటును మాన్పించడానికి, వారిని మార్చడానికి పేరెంట్స్ తగిన విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.




# వర్షాకాలంలో రోజుకో పండు.. రోగాలు రాకుండా హాయిగా ఉండు!

యాపిల్స్.. వర్షాకాలంలో ఎక్కువగా వచ్చే యాపిల్స్ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ఈ సీజన్లో యాపిల్ పండ్లు తినడం చాలా మంచిది. ఇది వర్షాకాలంలో వచ్చే వివిధ ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. మన జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. మన ఇమ్యూనిటీని పెంచడానికి కీలక భూమిక పోషిస్తుంది. యాపిల్స్ లో పోషకాలు యాపిల్స్ లో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా యాపిల్స్ లో విటమిన్ సి తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఫైబర్, పొటాషియం కూడా యాపిల్స్ లో ఉంటాయి. మన శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలను అందించే యాపిల్స్ మన రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఇవి మన ఇమ్యూనిటీని మెరుగు పరచడంతో పాటు మన ఆరోగ్యాన్ని కూడా ప్రోత్సహిస్తాయి. యాపిల్స్ తో రోగాలతో ఫైట్ చేసే శక్తి యాపిల్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ తో



పోరాటానికి సహాయం చేస్తాయి. నొప్పులను, వాపులను తగ్గిస్తాయి. యాపిల్స్ ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మన శరీరం వివిధ రోగాలను సమర్థవంతంగా ఎదుర్కొనే శక్తిని కలిగి ఉంటుంది. యాపిల్స్ లో అధికంగా నీటి కంటెంట్ ఉంటుంది. ఇది హైడ్రేషన్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడుతుంది. వర్షాకాలంలో ఆరోగ్య ప్రయోజనాల కోసం యాపిల్స్ యాపిల్స్ లో సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరస్థాయిలు పెంచకుండా శక్తిని అందించడానికి దోహదం చేస్తాయి. రోజుకు ఒక యాపిల్ తింటే డాక్టర్ దగ్గరికి వెళ్లే అవసరం ఉండదని చెబుతారు.ముఖ్యంగా ఈ వర్షాకాలంలో యాపిల్ ను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. యాపిల్ తినడం వల్ల మధుమేహం నియంత్రణ అవడం మాత్రమే కాకుండా గుండెజబ్బులు, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. అయితే హెచ్చరిక సీజన్ ఏదైనా ఆహారంలో యాపిల్ ఉంటే బెస్ట్ యాపిల్స్ తో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. యాపిల్ బరువు నియంత్రణకు కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా యాపిల్ ఉపయోగపడుతుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి దోహదం చేస్తుంది .ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే యాపిల్ ను ఆహారంలో భాగంగా చేసుకుంటే సీజన్ ఏదైనా సరే ఆరోగ్యంగా ఉండవచ్చు.


# అధిక కొలెస్ట్రాల్? సైలెంట్ కిల్లర్, లక్షణాలు – ఈ ఆహారం ఎంతో ప్రయోజనం..!!




అధిక కొలెస్ట్రాల్. ఇప్పుడు చాలా మంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య. ఎన్నో ప్రాణాంతక రుగ్మతలకు కారణం. శరీరంలో అధిక కొలెస్ట్రాల్ పెరుగుతున్నప్పటికీ అంత తొందరగా మనకు అర్థం కాదు. దీనిని సరైన సమయంలో గుర్తించకపోతే గుండె తో పాటుగా అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరంలో కనిపించే లక్షణాలే అధిక కొలెస్ట్రాల్ కు సూచికలు. అయితే, ఈ సమస్య పరిష్కారం మన చేతులలోనే ఉంది. మనం తీసుకునే ఆహారం.. జీవనశైలిలో మార్పులతో ఈ సమస్యను నియంత్రణలో ఉంచుకొనే అవకాశం ఉంది. రక్తంలో కొలెస్ట్రాల్ అనే మైనపు లాంటి పదార్థం. శరీరానికి కొలెస్ట్రాల్ చాలా అవసరం. కణాలను నిర్మించడానికి, విటమిన్ డి, హార్మోన్లను తయారు చేయడానికి ఇది కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఇది ఎక్కువగా ఉంటే ఆరోగ్యానికి హానికరం. అధిక స్థాయిలో చెడు కొలెస్ట్రాల్ ఉండటం వల్ల ధమనులలో ప్లాక్ ఏర్పడి గుండె జబ్బులకు, స్ట్రోక్?కు కారణంగా ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ ఉంటే సహజంగా ఛాతీ నొప్పి, కాళ్లలో నొప్పి లేదా తిమ్మిరి, చర్మ మార్పులు, తలతిరగటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, వాపు, గుండె స్పందనలో మార్పు, దవడలో నొప్పి,మెడ వెనుక భాగంలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. టైప్ 2 డయా బెటిస్, ఒబెసిటీ వంటి కొన్ని ఆరోగ్య పరిస్థితులు అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతాయి. తగినంత శారీరక శ్రమ లేకపోవడం, అధిక మద్యం సేవించడం వంటి కారకాలు కూడా అధిక కొలెస్ట్రాల్ ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు. అయితే, దీనిని నియంత్రణలో ఉంచటానికి ఆరోగ్యకరమైన ఆహారం అవసరం. వాల్నట్స్ ను ప్రతిరోజూ అల్పాహారంగా తినడం వల్ల శరీరంలో అధిక కొలెస్ట్రాల్ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. బాదం, వేరుశనగ వంటివి క్రమం తప్పకుండా తినడం వల్ల మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. రోజుకు 2 ఔన్సుల గింజలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్?5 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అవిస గింజల్లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఉదయం నడక లేదా వ్యాయామం రక్తంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా ఆహారం.. జీవన శైలిలో మార్పులతో అధిక కొలెస్ట్రాల్ ను నియంత్రించ వచ్చని పరిశోధనలు స్పష్టం

# గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణలో ఏఐ

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ముఖ్యంగా మన వైద్య ఆరోగ్య రంగంలో కీలక భూమిక పోషిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో అరుదైన వ్యాధులను గుర్తించడంలోనూ, చికిత్సలోనూ సహాయం చేస్తుంది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో వైద్యులు అరుదైన వ్యాధులను నిర్ధారించడానికి ఆధునిక ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు. రోగి డేటాను విశ్లేషించడం ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డాక్టర్లకు ఖచ్చితమైన నిర్ధారణలు చేయడంలో సహాయం చేసే అంతర్దృష్టి లను అందిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవల్లో ఏఐ ఏఐ ఆధారిత సాధనాలు రోగ నిర్ధారణలో ఖచ్చితత్వాన్ని పెంచుతాయి. గ్రామీణ ప్రాంతాలలో వైద్య నిపుణుల కొరత ఉన్నచోట ఏఐ వైద్యులకు సహాయకారిగా ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సాంకేతికత ద్వారా వైద్య సేవలు మెరుగుపరచడంతో పాటు, ఖర్చులను తగ్గించుకోవడం, సమర్థవంతమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి దోహదం చేస్తుంది. ఏఐ ఆధారిత టెలీ మెడిసిన్ మరియు రిమోట్ మానిటరింగ్ వ్యవస్థ ఆర్టిఫిషియల్ఇంటిలిజెన్స్ ఆధారిత టెలీ మెడిసిన్ మరియు రిమోట్ మానిటరింగ్ వ్యవస్థ రోగులకు వైద్య సలహాలను అందిస్తుంది . రోగుల ఆరోగ్య డేటాను విశ్లేషించి సమస్యను ముందుగానే గుర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య కార్యకర్తలకు ఏఐ ఆధారిత శిక్షణ సాధనాలు వైద్య విజ్ఞానాన్ని అందిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో వ్యాధుల వ్యాప్తిని అంచనా వేయడంలో ఏఐ సాంకేతికత ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది వ్యాధులపైన అవగాహనను పెంచుతుంది. ఖనీలివతీవట ఃఎ స్థానిక




భాషలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అనువాద సాధనాలు అంతేకాదు నివారణకు తీసుకోవలసిన చర్యలపైన కూడా దిశా నిర్దేశం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో స్థానిక భాషలోనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అనువాద సాధనాలు రోగుల వైద్య సమాచారాన్ని వారి ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకోవడానికి సహాయపడుతున్నాయి. రోగులకు ప్రాథమిక వైద్య సలహాలు అందించి సరైన నిర్ణయం తీసుకోవడానికి దోహదం చేస్తున్నాయి. క్షయ వ్యాధిని గుర్తించడానికి ఏఐ ఆధారిత సాధనాలు, చాట్ బాట్ లు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో క్యూఎక్స్ఆర్ అంటే ఏఐ సాధనాలు క్షయ వ్యాధిని గుర్తించడానికి ఛాతీ ఎక్సరేలను విశ్లేషించటానికి కీలకంగా పనిచేస్తున్నాయి. ఇవి గ్రామీణ ఆసుపత్రులలో విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. కొన్ని ఏ ఐ చాట్ బాట్లు రోగులకు కావలసిన ప్రాథమిక వైద్య సలహాలను అందిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజల ఆరోగ్య సంరక్షణ సమర్థవంతంగా సులభంగా అందరికీ అందుబాటులో ఉండేలా చేయడానికి గణనీయమైన కీలకమైన పాత్రను పోషిస్తుంది.




# సినిమా



## వార్-2ను తెలుగులో రిలీజ్ చేయనున్న నాగవంశీ




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ యాక్షన్ మూవీ వార్ 2. బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నాడుఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. ఎన్టీఆర్, హృతిక్ మధ్య వచ్చే యాక్షన్ ఎపిసోడ్స్ ఫ్యాన్స్ కు విజువల్ ఫీస్ట్ ఇస్తాయని యూనిట్ కూడా బలంగా నమ్ముతోంది. యష్ రాజ్ ఫిల్మ్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. ఈ సినిమా తెలుగు రైట్స్ ను సితార ఎంటె÷-టంల్గ÷నమెంట్స్ నాగవంశి సుమారు రూ. 90 కోట్లకు కొనుగులు చేసారు. తెలుగు సినిమా చరిత్రలో ఒక నాన్ తెలుగు సినిమాకు ఈ ధర పలకడం హిస్టరీ. కేవలం ఎన్టీఆర్ నటిస్తుండడంతోనే ఆ రేట్ పలికిందనేది వాస్తవం. అనుగుణంగానే వార్ 2 తెలుగు స్టేట్స్ రిలీజ్ ను అదే స్థాయిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడు నాగవంశీ. ఆగస్టు 14న తెల్లవారు జామున షోస్ వేసేలా ఎ÷-లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే అందుకు అందుకోసం థియేటర్స్ తో చర్చలు కూడా చేస్తున్నారట. భారీ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా వస్తున్న వార్ 2 ను తెలుగు రాష్ట్రాల్లో మొదటి రోజు బి÷-గగెస్ట్ నంబర్స్ ఉండబోతున్నాయి. అలాగే తమిళ సుపర్ స్టార్ రజనీకాంత్, లోకేష్ కనకరాజ్ కాంబోలో వస్తున్న పాన్ ఇండియా బి÷-గగెస్ట్ మల్టీస్టారర్ కూలీతో పోటీగా రిలీజ్ అవుతుంది వార్ 2.



## నటనను వదిలేశానంటూ రూమర్లు

### అలాంటిదేమీ లేదన్న నటి కోమలి ప్రసాద్





లుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసుకుని నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కోమలి ప్రసాద్. ఇటీవల నాని 'హిట్ 3' మూవీలో ముఖ్యపాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ, త్వరలో 'శశివదనే' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. అయితే ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ఆమె గురించి కొన్ని అబద్ధపు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. నటనకు గుడ్ బై చెబుతూ డాక్టర్ వృత్తిలోకి మారిపోయింది అని పుకార్లు వినిపించడంతో, కోమలి తానే స్వయంగా స్పందించారు.. 'అందరికీ నమస్కారం. ఇటీవల నా గురించి డాక్టర్‌గా మారిపోయానని, నటనను పూర్తిగా వదిలేశానని కొన్ని అసత్య వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కొందరు ప్రముఖ మీడియా సంస్థలు కూడా దీనిని నిజమైందన్నట్లుగా ప్రచారం చేయడం బాధాకరం. ఇది పూర్తిగా అసత్యం. నిజానికి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ సినిమాల్లో నా స్థానం సంపాదించుకున్నాను. ఆ శివుని ఆశీస్సులతో నా నటనా ప్రస్థానం కొనసాగుతోంది. ఈ రకమైన రూమర్లు నాలోను, నా శ్రేయోభిలాషుల్లోను అనవసరంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి తప్పుడు వార్తలు వ్యాప్తి చెందకూడదని మనస్ఫూర్తి వేడుకుంటున్నాను. అందుకే ఈ పోస్ట్ ద్వారా నిజాన్ని మీ అందరితో పంచుకోవాలనుకున్నాను. నటన నాకు ఒక్క ఉద్యోగం మాత్రమే కాదు.. అది నా జీవన విధానం. చివరి శ్వాస వరకు నేను నటనతోనే జీవించాలనుకుంటున్నాను. ప్రస్తుతం కొత్త స్క్రిప్ట్‌లను ఎంతో జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటున్నాను. త్వరలోనే మీ అందరినీ గర్వపడేలా చేసే కొత్త ప్రాజెక్ట్‌ల వివరాలతో మీ ముందుకు వస్తాను. నా ప్రయాణంలో వెన్నెముకలా నిలిచిన నా శ్రేయోభిలాషులకు, నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు' అని కోమలి ప్రసాద్ తేల్చిచెప్పింది.

## నెగెటివ్ ప్రచారానికి చెక్

### మంచు విష్ణును ఫాలో అవుతానన్న దిల్ రాజు

నెగెటివ్ ట్రోలింగ్‌ని, ఫేక్ రివ్యూస్‌ని అరికట్టడంలో మంచు విష్ణుని ఫాలో అవుతాం అని ప్రముఖ నిర్మాత దిల్ రాజు అన్నారు.. 'కన్నప్ప' మూవీ విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం చాలా ఉపయోగపడేదని అభినందించాడు. ఇకపై మేము కూడా అదే ఫాలో అవుతామని చెప్పారు. మంచు విష్ణు నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా రిలీజ్‌కి రెండు రోజుల ముందే మంచు విష్ణు ఓ హెచ్చరికను జారీ చేశారు. 'కన్నప్ప' సినిమాని టా÷-గ్గ్ం÷ట్‌గా చేసుకొని కావాలని ఎవరైన నెగెటివ్‌గా పోస్టులు పెట్టిన, వ్యక్తిగత టార్గెట్ చేసిన.. ఉద్దేశ్యపూర్వకంగా విమర్శలు చేస్తూ పరువుకు భంగం కలిగిస్తే కోర్టు ద్వారా చర్యలు తీసుకుంటాం' అని హెచ్చరిస్తూ పబ్లిక్ కాషన్ నోటీస్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది మంచి ఫలితాన్ని ఇచ్చింది. రిలీజ్ తర్వాత ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్ పెద్దగా జరగలేదు. ట్వీటర్‌లో సినిమాపై, మంచు ఫ్యామిలీపై నెగెటివ్ పోస్టులు పెట్టలేదు. సినిమాకు విమర్శల కంటే ప్రశంసలే ఎక్కువగా వచ్చాయి. అయితే ఈ విషయంలో దిల్ రాజు విష్ణు పద్ధతికి ఫిదా అయ్యారు..ఆయన నిర్మించిన తాజా చిత్రం 'తమ్ముడు' జులై 4న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన మీడియాతో ముచ్చటిస్తూ.. నెగెటిట్ ట్రోలింగ్‌పై స్పందించారు.. ' 'కన్నప్ప చిత్రబృందం మంచి నిర్ణయం తీసుకుంది. రిలీజ్‌కు ముందే అలా ఒక హెచ్చరిక జారీచేసింది.. దీంతో ఫేక్ రివ్యూస్, నెగెటివ్ ట్రోలింగ్, పైరసీ తగ్గిపోతుంది. అలా అని రివ్యూస్‌ని ఆపడం మా ఉద్దేశం కాదు. రివ్యూస్ రాయండి. కానీ రాసే ముందు ఒక్కసారి ఆలోచించండి. సినిమాపై కావాలని నెగెటివ్‌గా రాస్తే.. ఎక్కువగా నష్టపోయేది నిర్మాత మాత్రమే. హీరోలు, దర్శకులు ఈ సినిమా కాకపోతే మరో సినిమాతో హిట్ కొడతారు. కానీ నిర్మాత అయితే ఆ సినిమాకు డబ్బులు పోగొట్టుకోవాల్సిందే కదా? అది దృష్టిలో పెట్టుకొని జన్యూన్‌గా రివ్యూస్ ఇవ్వండి. దయచేసి హెల్ప్ చేయకపోయినా పర్లేదు ..డ్యామేజ్ మాత్రం చేయద్దు' అని దిల్ రాజు విజ్ఞప్తి చేశాడు.



## రామాయణం ఫస్ట్ పార్ట్ షూట్ పూర్తి

### నేడు గ్లింప్స్ విడుదల అంటూ ప్రచారం

బాలీవుడ్‌లోని ప్రముఖ దర్శకుల్లో ఒకరైన నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్-ఇండియా మైథలాజికల్ మూవీ 'రామాయణ' .తొలి భాగం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు సమాచారం. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానుల్లో భారీ అంచనాలు పెంచుతుంది. ఇందులో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతగా కనిపించనుండగా, కన్నడ రాక్‌స్టార్ యష్ రావణుడి పాత్రలో నటిస్తున్నారు. అలాగే కాజల్ అగర్వాల్ మండోదరి పాత్రలో నటించనుందన్న వార్తలు వెలువడుతున్నాయి. తాజాగా షూటింగ్ పూర్తి చేసుకున్న సందర్భంగా సినిమా యూనిట్ కేక్ కట్ చేస్తూ జరుపుకున్న సంబరాలు సోషల్ మీడియాను హీటెక్కిస్తున్నాయి. ఫోటోలు, వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. తొలి భాగాన్ని 2026 దీపావళికి, రెండో భాగాన్ని 2027 దీపావళికి విడుదల చేయాలని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. షూటింగ్ పూర్తయినందున, సినిమాకు సంబంధించిన గ్లింప్స్ వీడియోను జూలై 3న విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ ఈవెంట్‌కు టీమ్ మొత్తం హాజరుకానున్నారు. బెంగళూర్‌లో జరగనున్న ఈ కార్యక్రమం కోసం తారలంతా అక్కడికి బయల్దేరుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిత్రంలో లక్ష్మణుడిగా రవి దూబే కనిపించనుండగా, కైకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్ సింగ్, హనుమాన్‌గా సన్నీ డియోల్, దశరథుడిగా అరుణ్ గోవిల్ కనిపించి అలరించనున్నారు. ఇక యష్ ఈ చిత్రంలో నటించడమే కాకుండా, సినిమాని నిర్మిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు ఇతర భారతీయ భాషల్లో విడుదల కానుంది. భారీ స్థాయిలో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నట్టు చిత్ర బృందం తెలిపింది. రామాయణం రూపంలో భారతీయ సినీ చరిత్రలో మరో విజువల్ వండర్ రాబోతుందన్న ఊహలు జోరుగా వినిపిస్తున్నాయి.





డాక్టర్ రాయసం సురేంద్ర కుమార్, మాజీ డైరెక్టర్ బీసీ స్టడీ సర్కిల్ అడ్వకేట్.

# అసెంబ్లీ మీడియా సలహా మండలి అధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్టు ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**నియామక ఉత్తర్వులను జారీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్**

హైదరాబాద్ జూలై 4, : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ మీడియా సలహా మండలి చైర్మన్ గా సీనియర్ జర్నలిస్టు, ద న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్ పొలిటికల్ ఎడిటర్ ఐరెడ్డి శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం నాడు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఐ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి దాదాపు 16 సంవత్సరాలకు పైగా జర్నలిస్టుగా గతంలో ఆంధ్రజ్యోతి, సాక్షి, డెక్కన్ క్రానికల్ పత్రికల్లో వివిధ హోదాల్లో పని చేశారు. రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంపై సంపూర్ణ అవగాహన కలిగిన శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుతం న్యూ ఇండియన్ ఎక్స్ప్రెస్ ఆంగ్ల పత్రికలో పొలిటికల్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. స్పీకర్ ఉత్తర్వుల ప్రకారం రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. తనను అసెంబ్లీ మీడియా సలహా మండలి అధ్యక్షుడిగా నియమించిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి, స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కాగా, 15 మందితో ఏర్పాటు చేసిన మీడియా సలహా మండలి లో చైర్మన్ గా ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కో చైర్మన్ గా పోలోజు పరిపూర్ణాచారి, సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులైన అయితరాజు రంగారావు, బొడ్లపాటి పూర్ణచంద్రారావు, ఎల్ వెంకట్రాం రెడ్డి, పొలంపల్లి ఆంజనేయులు, ఎం పవన్ కుమార్, భీమనపల్లి అశోక్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సురేఖ అబ్బూరి, మహమ్మద్ నయీమ్ వజాహత్, బసవపున్నయ్య , ప్రమోద్ కుమార్ చతుర్వేది, సుంచు అశోక్, బీహెచ్ఎంకే గాంధీ నియమితులయ్యారు.

# దుద్దెనపల్లిలో ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకున్న గ్రామస్తులు

**గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునేందుకు ఆందోళన**

కరీంనగర్ జూలై 4,కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ స్కూళ్ళకు వ్యతిరేకంగా గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మహిళలు ప్రైవేట్ స్కూల్ బస్సులను అడ్డుకుని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల కాపాడుకునేందుకు నడుంబిగించారు. సైదాపూర్ మండలం దుద్దెనపల్లి లో ప్రైవేట్ స్కూళ్ళ దాటికి ప్రభుత్వ పాఠశాల మూతపడే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ హై స్కూల్ లో 6 నుంచి పది తరగతులకు 8 మంది క్వాలిఫైడ్ టీచర్లు ఉండగా విద్యార్థులు మాత్రం 24 మంది మాత్రమే ఉన్నారు. సకల సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలను కాదని దుద్దెనపల్లికి చెందిన సుమారు వందమంది పిల్లలు హుజురాబాద్ లోని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు. పోటీపడి ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులను తీసుకెళ్ళుతుండడంతో గ్రామంలోని సర్కారు బడి మూతపడే పరిస్థితి ఉందని గ్రామస్తులు మహిళా సంఘాలు ఏకమై ప్రైవేట్ స్కూల్ బస్సులను వ్యాన్లను అడ్డుకున్నారు. మా గ్రామంలోకి ప్రైవేటు స్కూలు వాహనాలు రావద్దని హుకుం జారీచేసింది. గ్రామస్తులు మహిళ సంఘాల ప్రతినిధులు ప్రైవేటు స్కూలు వాహనాలను అడ్డుకోవడంతో ప్రైవేట్ స్కూళ్లకి వెళ్లే విద్యార్థులు కొందరు వ్యతిరేకిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామస్తులు మాత్రం ప్రైవేటు వద్దు ప్రభుత్వం పాఠశాల ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ప్రైవేట్ పాఠశాలల వాహనాలు గ్రామంలోకి రానివ్వమని స్పష్టం చేశారు. సకల సౌకర్యాలు ఉన్న సర్కార్ బడిని కాదని కూలి పని చేస్తూ వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన చదువు చెబుతున్నారని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి

సిద్దిపేట జూలై 4, సిద్దిపేట పోలీసు కమిషనర్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్. ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కలంకమైన రాజకీయ జీవితాన్ని గడిపారని కొనియాడారు. రాజకీయాల్లో ఉన్నతమైన నైతిక విలువలకు కాపాడుకుంటూ ఆయన సేవా తత్వంతో ప్రజలల్లో మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ యాదమ్మ, సూపరిండెంట్లు వెంకటేశ్వరరావు, ఫయాజుద్దీన్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, పోలీస్ అధికారులు మరియు కమిషనర్ కార్యాలయ సిబ్బంది పాల్గొని పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ ర్యాలీ,అవగాహన సమావేశం:కే రామానుజులు

తిరుపతి(విజయ సారథి): శుక్రవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని దామినేడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు " ప్రపంచ పర్యావరణ దినోత్సవం ర్యాలీ, అవగాహన సమావేశం విశ్వ యువక్ కేంద్ర(వివైకే) న్యూఢిల్లీ, ఐఆర్డిఆర్పి సంస్థ చెన్నై సౌజన్యంతో పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ , తిరుపతి జీవవైవిధ్య మండలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు,తిరుపతి జీవవైవిధ్య మండలి కోఆర్డినేటర్ పల్లం అమరనాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దామినేని జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం కే రామానుజులు మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు తమ రోజువారి ప్రక్రియలో ఆధునిక ప్రపంచ ప్రస్తుత జీవనంలో ప్లాస్టిక్ వాడకం అనేది నిత్య కృత్యమై పర్యావరణం పై పెను ప్రభావం చూపుతుంది. పారిశ్రామికంగా, వైద్య పరంగా, భవన నిర్మాణ రంగా, ఆట వస్తువులు, ఇతర పరికరాలు,




పనిముట్లు తదితరాల్లో ప్లాస్టిక్ ను తప్పనిసరిగా ఉపయోగిస్తున్నారు, భూమి వేడి, అడవుల అగ్నిప్రమాదాలు, చెట్లు పెంచకపోవడం దీనివల్ల చాలా నష్టాలు ఉన్నాయి కాబట్టి క్రమక్రమంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని అలాగే పర్యావరణాన్ని కాపాడాలని ఆయన సలహా ఇచ్చారు. మరో అతిథి జి మీనాక్షి జిల్లా సమగ్ర శిక్ష ఏ ఏ ఎల్ ఎస్ సి ఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల పర్యావరణానికి ప్రజా ఆరోగ్యానికి హాని కలిగిస్తూ ప్రమాదకరంగా మారినవి కాబట్టి వాటి ఉత్పత్తి వాడకాన్ని ఇంట్లో కాని బహిరంగ ప్రదేశాల గాని పూర్తిగా అరికట్టాలని తద్వారా మన చుట్టూ ఉన్న జల అటవీ జీవరాసులను కాపాడుకోవచ్చునని తెలియపరిచారు. అలాగే ప్లాస్టిక్ ప్యాకింగ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగదారులు కొనుగోలు చేయకూడదని సూచనలు చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో స్కూల్ నుండి దామినేని అపార్ట్మెంట్లో అన్ని వీధులలో ప్ల కార్డ్స్ చేతబట్టి పర్యావరణ సంబంధించిన నినాదంతో ర్యాలీ చేసి అపార్ట్మెంట్ వాసులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్ సొసైటీ ( సి ఎస్ డి) జనరల్ సెక్రెటరీ రాసంశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ వర్షపాతం నీటి నిల్వను పెంచి భూమిని సారవంతం చేయడంలో విద్యార్థులు చిన్నతనం నుండి అవగాహన పెంచుకోవాలని తద్వారా భవిష్యత్ తరాల వారికి నీటి ఎద్దడి లేకుండా చేసి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన వాళ్ళ అవుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ టీచర్స్ జి ఎల్లయ్య జి ఈశ్వర్ నాయుడు కేఎస్ ఖైదురుద్దీన్ జి జయ డి చెంచమ్మ సి ఎస్ నందకుమార్ ఎం జయలక్ష్మి పి సుజాత పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది కే కుమార్ జి రేఖ దామినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ జి కృష్ణ ప్రసాద్ , దామినేడు ప్రజా ప్రతినిధులు మార్కండేయులు, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# .మొగల్ సామ్రాజ్యంలో మొదటివాడు ముఖ్యుడు బాబర్

మొగల్ వంశస్థులు మధ్య ఆసియాలోని తుర్కిమెనిస్తాన్ ప్రాంతానికి చెందిన తురుష్కులు వీరు మంగోల్ జాతికి చెందినవారు మొఘల్తగా మధ్య ఆసియాలో గొప్ప సైనికుడు ఇతని అసలు పేరు జమీరుద్దీన్ మహమ్మద్ బాబర్. ఇతను 1483 ఫిబ్రవరి 14న ఆఫ్ఘనిస్తాలోని ఫర్జానాల్లో జన్మించెను బాబర్ తండ్రి వైపున తైమూరులతోనూ తలి వైపున చంగిస్ఖాన్తో రక్ష సంబంధము కలిగి ఉన్నాడు బాబర్ తండ్రి ఇతను వర్గ నాకు అధిపతి తండ్రి మరణించిన తర్వాత బాబర్ ఫర్గా నాకు అధిపతి అయ్యాడు రాజధాని జాన్ లో ఇతను తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేశాడు పాలకుడైన సుల్తాన్ మహమ్మద్ ఖాన్ తో వైరము ఏర్పరచుకొని అతనితో యుద్ధం చేసి అతనిని తన సామంత రాజుగా పెట్టుకున్నాడు 1498 మరియు 1504 వరకు ఎలాంటి రాజ్యం లేకుండా బాబా మిగిలిపోయాడు. మొదటి పానిపట్టు యుద్ధము 1526.ఈ యుద్ధము బాబర్కు మరియు ఇబ్రహీం లోడికి జరిగింది ఇందులో బాబర్ విజయం సాధించిన తర్వాత ఢిల్లీని ఆక్రమించినాడు ఈ మొదటి పానిపట్టు యుద్ధ అనంతరము మొగల్ వంశాన్ని బాబర్ చాలా అభివృద్ధి చేయడం జరిగింది బాబర్ స్వతహాగా అశ్విక దళానికి నాయకత్వం వహించి ఈ మొదటి పానిపెట్ యుద్ధంలో విజయాన్ని సొంతం చేసుకోవడం జరిగింది . ఇబ్రహీం లోని పక్షాన యుద్ధం చేసిన ఏకైక రాజపుత్ర రాజు గ్వాలియర్ రాజు అయిన విక్రమంచిత్ ఆ తర్వాత 1527 లో జరిగిన కాన్వా యుద్ధము బాబర్కు మరియు రాణా సంక్రాంతి సింగ్ మధ్య జరిగింది ఈ యుద్ధము ఆగ్రాకు దగ్గరలో కల గ్రామము కాన్వాలో జరిగింది అందువల్లనే కాన్వాయుధము అని పేరు వచ్చింది రాజపుత్రులు సుల్తాన్ మహమ్మద్ లోడిని ఢిల్లీ సుల్తాన్ గా ప్రకటించారు మహమ్మద్ గౌరీ ఇబ్రహీం లోనికి తమ్ముడు జీహాద్ అనగా పవిత్ర యుద్ధము కాన్వా యుద్ధంలో బాబర్ రాజపుత్రులపై జిహాద్ ప్రకటించాడు మధ్యలో బాపరి ఇకపై ఇస్లాం మతానికి లోబడి మత్తు పానీయాలు ముట్టనని ప్రతిజ్ఞ చేశాడు మత్తు పానీయాల పాత్రలను పగలగొట్టాడు యుద్ధంలో గెలిచిన బాబర్ ఘాజీ అనే బిరుదును పొందాడు దీనికి అర్థం పవిత్ర యోధుడు అటు తర్వాత 1528లో చందేరి యుద్ధము జరిగింది చందేరి కోటను మేదిని రాయి పరిపాలించుచుండెను ఇతను ఒక రాజపుత్రుడు ఇతనికి రానా సంగ్రామ్ సింగ్కు సహకరించి నందుకే బాబర్ ఇతనిని ఓడించి ఈ కోటను స్వాధీనం చేసుకున్నాడు 1529లో గోగ్ర యుద్ధం జరిగినది గోగ్ర గ్రామము గంగా నది పాటదీపుత్రము కలియు ప్రాంతం వద్ద ఉన్నది బీహార్ బెంగాల్ నవాబులైన ఆఫ్ఘన్లు మహమ్మద్ లోడిని ఢిల్లీ చక్రవర్తిగా ప్రకటించి బాబర్తో యుద్ధం చేశారు బెంగాల్ నవాబోయిన నసరత్ షా ఆఫ్ఘండ్లకూతురునకు నాయకత్వం వహించినాడు మహమ్మద్ లోని బర్మాకు పారిపోయాడు నస్రత్ షా బీహార్ ను ఇచ్చి సంధి చేసుకున్నాడు. 1530 డిసెంబర్ 36న బాబర్ ఆగ్రాలో మరణించినాడు మొదట ఆగ్రాలో అరంభాగ వద్ద సమాధి చేశారు తదుపరి శవాన్ని కాబూల్ లోని బాబర్ గార్డెన్స్ కు మార్చారు పార్శిక తురుష్కులలో కవిత్వం రాశాడు బాబర్ తన స్వీయ చరిత్రను తుజుక్ ఈ బాబ రి అని గ్రంథాన్ని టర్కీ భాషలో రాసినాడు.

# బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శిలను గుర్తించాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల(విజయ సారథి):జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి పీ4పై జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన




చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్(పి4) ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించి అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యం అన్నారు. రాబోయే రోజులలో పి4 గేమ్ చేంజర్ అవుతుందని చెప్పారు. జిల్లాల్లో జీరో పావర్టి వారిని గుర్తించి పేదరికం నుంచి పైకి తీసుకురావాలని, ఇందుకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పి4 ముఖ్య ఉద్దేశంలో బంగారు కుటుంబానికి హ్యాండ్ హోల్డింగ్, సరైన సమయంలో గైడెన్స్, సరైన సహాయం, స్కిల్ డెవలప్మెంట్ చేయడం లక్ష్యం. బంగారు కుటుంబాలను వృద్ధిలోకి తెచ్చే బాధ్యతను మార్గదర్శకులు తీసుకోవాలన్నారు. ఈ పవిత్రమైన లక్ష్యానికి అందరూ అంకితం కావాలని కోరారు. రాష్ట్రంలో స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ఫౌండేషన్ ద్వారా విద్యా ఆరోగ్యం జీవన ప్రమాణాల మెరుగు తదితరాలపై దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. 2029 మొదటి దశ లోపు జీరో పావర్టి నిర్మూలించే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. సమాజం కోసం అందర్నీ భాగస్వాములు చేయాలని ఇది మనందరి బాధ్యత అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనంతరం పి4 పథకాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు కలెక్టర్లు మంత్రులు,ఎమ్మెల్యేలతో సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు జారీచేసిన సూచనలు మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పి4 పథకాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఓ వేణుగోపాల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయి.:రాష్ట్ర మంత్రి టి.జి భరత్.

**అశోక్ నగర్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్**

**ఇంటింటికీ తిరిగి ఏడాది పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్**




కర్నూలు(విజయ సారథి):తమ ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 45వ వార్డు అశోక్ నగర్ లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఏ ఏ పథకాలు అందుతున్నాయో వివరాలు అడిగారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కింది స్థాయి నుండి పై స్థాయి నాయకుల వరకు అందరం ఇంటింటికి తిరిగి ఏడాది పాలనను ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరించి ప్రజలు ఏమైనా సమస్యలు చెబితే తెలుసుకొని పరిష్కరించే దిశలో ముందుకు వెళ్తున్నాం అన్నారు. మాటిచ్చిన విధంగా అన్ని హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. కర్నూలు నగరంలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు ప్రధానంగా మెడికల్ కాలేజీ ఎదురుగా రోడ్డు చిన్నగా ఉన్న నేపథ్యంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ విషయంలో ఇప్పటికే సంబంధిత దుకాణాల యజమానులతో మాట్లాడినట్లు చెప్పారు. నెలకు రూ.300ల అద్దె చొప్పున 25 సంవత్సరాల వరకు షాపులు కేటాయించి, ఆ తర్వాత మళ్లీ వారికే కేటాయించేలా రెన్యువల్ చేసే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చిన డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు అలాగే చైతన్య నగర్ లో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు ప్రహరీ గోడ ఏర్పాటు చేస్తానని టి.జి భరత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు ధరూర్ జేమ్స్, ముంతాజ్, సంజీవలక్ష్మి, సీనియర్ నాయకులు ఆకేపోగు ప్రభాకర్, కార్పొరేటర్లు మాణిక్యమ్మ, పరమేశ్, మాజీ కార్పొరేటర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు,

# భూ చట్టాలపై అవగాహనకు న్యాయ యాత్ర : భూమి సునీల్




నల్లగొండ సిటీ, జులై 04 : భూ సమస్యల పరిష్కారం, చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ యాత్ర చేపడుతున్నట్లు భూమి చట్టాల నిపుణుడు, రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ తెలిపారు. లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యాత్రలో భాగంగా శుక్రవారం కనగల్ మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రైతు వేదిక, తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యాక్రమానికి రైతులు హజరై తమ భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. రైతుల కోసం 120 భూ చట్టాలు, 50 వ్యవసాయ చట్టాలు ఉన్నట్లు తెలిపారు. వాటిపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇతర దేశాల్లో రైతులు చట్టాలను వినియోగించి న్యాయస్థానాల ద్వారా నష్ట పరిహారం పొందుతారని తెలిపారు. మన దగ్గర కూడా రైతులు తమ హక్కుల కోసం చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు తెలిపిన పలు సమస్యలకు న్యాయపరంగా ఎలా పొందాలో వివరించే కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్లో భారీ పేలుడు..

**20 మందికిపైగా గాయాలు**

ఇటలీలోని రోమ్లో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ పెట్రోల్ బంకులో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో సుమారు 20 మందికిపైగా గాయపడ్డారు. ఇటాలియన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రెనెస్టినో ప్రాంతంలోని ఎల్పీజీ పెట్రోల్ పంపు వద్ద ఈ ఘటన జరిగింది. పేలుడు శబ్దం రాజధాని అంతటా వినిపించింది. ఈ ఘటనలో 16 మంది పౌరులు, ఎనిమిది మంది పోలీసులు, ఫైర్ సిబ్బంది ఒకరు గాయపడ్డారు. వెంటనే స్పందించిన అధికారులు అక్కడ సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. గాయపడి వారిలో ఎవరూ ప్రాణాపాయ స్థితిలో లేరని అధికారులు తెలిపారు. మరోవైపు అక్కడ ఇంకా మంటలు అదుపులోకి రాలేదని స్థానిక అధికారులను ఉటంకిస్తూ స్థానిక మీడియా వెల్లడించింది.



# సామాన్యుల ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా సహకారం అందించాలి

### స్వయం సహాయక సంఘాల సభ్యుల ఖాతాలో 50 శాతం సొమ్మును ఎఫ్.డి. చేయాలి

### జిల్లా సమీక్షా సమావేశంలో బ్యాంకర్లకు సూచించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం(విజయ సారథి): సామాన్యులు, రైతుల ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు సహకారం అందించాలని, వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం సేవలను మరింత విస్తరించాలని, రుణ మంజూరు ప్రక్రియలో సరళతర విధానాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు అందించే రుణాలను సకాలంలో రెన్యువల్ చేయాలని, వారి పొదుపు ఖాతాలోని 50 శాతం సొమ్మును ఆటోమేటిక్ గా ఎఫ్.డి. చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు, ఎం.ఎస్.ఎం.ఈ. ఔత్సాహికులకు అండగా నిలవాలని సూచించారు. రుణ ప్రక్రియలో సరళతర విధానాలు అవలంబించాలని, దరఖాస్తుదారుకు వీలైనంత త్వరగా సమాధానం చెప్పాలని, పదేపదే బ్యాంకుల చుట్టూ తిప్పించుకోరాదని హితవు పలికారు. ఏదైనా సందర్భంలో దరఖాస్తును తిరస్కరిస్తే దానికి గల కారణాలను దరఖాస్తుదారుకు వివరించాలని సూచించారు. వ్యవసాయ, విద్యా సంబంధిత రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. పారిశ్రామిక ఔత్సాహికులకు, స్వయం ఉపాధి పొందే వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో భాగంగా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల గురించి సమీక్షించారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నాబార్డు ద్వారా అందే ఆర్థిక సాయం, అమలయ్యే ప్రాజెక్టులు, గృహ రుణాల మంజూరు, బ్యాంకు లింకేజీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశారు.ఆర్థిక ప్రాయోజిత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలిబ్యాంకింగు సేవలపై, సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తగిన సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయాధారిత పథకాలు, కిసాన్ క్రెడిట్ పథకం, పీఎం స్వానిధి, పీఎంఈజీపీ, స్టాండ్ అప్ ఇండియా, నేషనల్ అర్బన్, రూరల్ లైవ్లీహుడ్ మిషన్, బీసీ, ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అందే రుణ పథకాలు, అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, అగ్రి క్లినిక్ – అగ్రి బిజినెస్ సెంటర్ల ఆవశ్యతపై సంబంధిత లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఆర్థిక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. డిపాజిట్ల సేకరణపైనే కాకుండా, రుణ మంజూరు ప్రక్రియపై కూడా బ్యాంకులు దృష్టి సారించాలని కలెక్టర్ హితవు పలికారు. ఆగస్టు 15వ తేదీ లోగా కిసాన్ క్రెడిట్ పథకం, మత్స్యకార సేవలో పథకాల కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు.సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ సత్తిబాబు, యూసీడీ పీడీ సత్యవాణి, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, నాబార్డు ఏజీఎం బసంత్ కుమార్, మత్సశాఖ, పశుసంవర్ధక, వ్యవసాయ శాఖ జేడీలు లక్ష్మణరావు, కరుణాకరరావు, అప్పలస్వామి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు:

### నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




విశాఖపట్టణం(విజయ సారథి):మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బీచ్ రోడ్ లోని పార్కు హోటల్ సమీపంలోని అల్లూరి విగ్రహం వద్ద, కలెక్టరేట్ వద్ద వేర్వేరు కార్యక్రమాలు చేపట్టగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరంధిర ప్రసాద్ రెండు చోట్ల అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణ మూర్తి, జెడ్పీ శివప్రసాద్, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, డీఆర్డీఏ, యూసీడీ పీడీలు లక్ష్మీపతి, సత్యవాణి, ఎల్డీఎం శ్రీనివాసరావు, నాబార్డు ఏజీఎం బసంత్ కుమార్ ఇతర అధికారులు మన్యం వీరుడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. ఆయన పోరాట పటిమ, దేశభక్తి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన బాటలో అందరూ నడిచి ఉత్తమ సమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## తెలుగుదేశం ప్రభుత్వం పేదల ప్రభుత్వం

### శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్




ఆముదాలవలస(విజయ సారథి):రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముఖ్యమంత్రివర్యులు పేదరిక నిర్మూలనే ధ్యేయంగా మార్గదర్శి –బంగారు కుటుంబం అనే ఒక పథకం ద్వారా సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మందికి సహాయం చేయుటకు ఈ పథకం విజయవంతం చేయడానికి నియోజక వర్గ స్థాయిలో విజన్ యాక్షన్ ప్లాన్ లో ఉన్న అధికారులతో శాసనసభ్యులు సమావేశమై తగు సూచనలు జారీ చేయడం మార్గదర్శకాలను అన్ని శాఖల ఉద్యోగులు గుర్తించి సమాజంలో ఉన్న పేదరికన్ని నిర్మూలన చేయుటకు ఒక విజన్ తో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ముందుకు వెళుతున్నందున ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కృషి చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వంశిధార ప్రాజెక్టు చైర్మన్ అరవల రవీంద్ర ఆర్డీవో ఎమ్మార్వో ఎంపీడీవో నగర్ కార్పొరేషన్ కమిషనర్ అధికారులు విజన్ టీం అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్-2, గ్రేడ్-2 ఉద్యోగులకు నేడు సీపీటీ పరీక్ష

### ఏర్పాట్లపై సమీక్షించిన డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్

విశాఖపట్టణం(విజయ సారథి):ఇటీవల వివిధ నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోని గ్రేడ్–2 ఉద్యోగులకు, గ్రూప్ –2 ద్వారా ఎంపికైన ఉద్యోగులకు శనివారం మూడు సెక్షన్లలో సీపీటీ (కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్టు) పరీక్ష జరుగుతుందని, ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ ఆదేశించారు. ఎగ్జామ్ సెక్షన్, లైజనింగ్ అధికారులతో శుక్రవారం ఉదయం తన ఛాంబర్లో సమీక్షించిన ఆయన వివిధ అంశాలపై సూచనలు చేశారు. మొదటి సెక్షన్ పరీక్ష ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు, రెండో సెక్షన్ 1.00 నుంచి 2.00 గంటల వరకు, మూడోది 4.30 నుంచి 5.30 గంటల వరకు ఉంటుందని వివరించారు. గాజువాకలోని ఎస్.ఎస్. సొల్యూషన్స్ కేంద్రంలో జరిగే పరీక్షకు 186 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, గుర్తింపు కలిగిన ధృవీకరణ కార్డు తీసుకురావాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని హితవు పలికారు. ఎగ్జామ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్యామ్ ప్రసాద్, లైజనింగ్ అధికారి సూర్యకళ, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



## తాడిపర్తి, చంద్రమాంపల్లి గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు

కాకినాడ(విజయ సారథి):సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో లో భాగంగా కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం తాడిపత్రి, చంద్రమాంపల్లి గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ అబ్జర్వర్ బోళ్లవెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు రెండు గ్రామాల్లో సమావేశాలు అనంతరం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయ చినరాజప్ప మాట్లాడుతూఈ సంవత్సర కాలంలో సూపర్ సిక్స్ పథకాల అమలకు కృషి చేస్తున్నామని అలాగే పింఛన్లు పంపు చేసిన ఘనత టిడిపికే దక్కిందని ఈ సందర్భంగా రెండు గ్రామాల్లో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని రాబోయే కాలంలో మరిన్ని సమస్యలు పరిశీలించిన కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మిరెడ్డి బుజ్జి, రేలంగి బుజ్జి, రేలంగి వెంకట్రావు వివిధ గ్రామాల సర్పంచులు, అధికసంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పార్ట్ టైమ్ ఇంస్ట్రక్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యాశాఖాధికారికి సన్మానం

ఆదోని(విజయ సారథి):ఆదోని విద్యాశాఖాధికారి–1 గా నూతనంగా పదోన్నతి పొందిన ఎ.భూపాల్ రెడ్డికు శుక్రవారం సమగ్రశిక్ష పార్ట్ టైమ్ ఇంస్ట్రక్టర్స్ ఆర్ట్, క్రాఫ్ట్ వర్క్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ (588/2013) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు యన్.కీర మాట్లాడుతూ ఎ.భూపాల్ రెడ్డి గారు ఫిజికల్ డైరెక్టర్ నుండి అంచలంచలుగా ఎదిగి ఆదోని విద్యాశాఖాధికారి–1 గా పదోన్నతి పొందడం సంతోషదాయకమని, క్రీడలకు, క్రీడాకారులకు మంచిరోజులొచ్చాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వరప్రసాద్, సత్యనారాయణ, ఉపాధ్యక్షులు విజయ్ మోహన్, సుధారాణి నాయకులు రామకృష్ణ, జగన్నాథ్, ఇందిర, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలి

### శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలి

### అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ



అనంతపురం(విజయ సారథి):మతసామరస్యానికి అతీతంగా గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సింగనమల నియోజకవర్గం, నార్పల మండలం, గూగూడు కుల్లాయిస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంజనేయస్వామి వారిని మరియు కుల్లాయ స్వామిని ఎంపీ దర్శించుకోవడం జరిగింది.అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాబోవు రెండు, మూడు రోజుల్లో భక్తులు సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నందువలన పోలీస్ డిపార్టుమెంటు వారు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతి భద్రతలపై ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. భక్తులకు క్యూలైన్లో ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసుకోవాలన్నారు. భక్తులకు తగినభద్రత కల్పించి చక్కటి దర్శనాన్ని కల్పించాలని డిఎస్పికి, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు.క్యూలైన్ లలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాధ్యత తీసుకోవాలని, సమస్యలు లేకుండా చూడాలని ఆలయ ఈవోకి తెలియజేశారు.ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుని సందర్శించి దేవుడు దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా అవసరమైనటువంటి మందులను అందుబాటులో ఉంచాలని సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. గూగూడులో పార్లమెంట్ నిధులతో ఏర్పాటు చేస్తున్న నూతన వాటర్ ప్లాంట్ ని స్థానిక అధికారులతో నాయకులు తో కలిసి సందర్శించి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. క్యూలైన్ లో ఉన్నటువంటి చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సిబ్బందికి సూచించారు.భక్తులకు ఎటువంటి నీటి సమస్య లేకుండా త్రాగునీరు మరియు ఇతర అవసరాలకు నీటిని సరైన సమయంలో అందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలనే దిగ్విజయంగా పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్యాన్ని మరింత జాగ్రత్తగా చూడాలని అధికారులందరితో సమావేశాన్ని నిర్వహించి గ్రామంలోనూ మరియు ఆలయ పరిసరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ, తహసీల్దార్, ఈవో శోభారాణి, ఇతర అధికారులు మరియు సిబ్బంది, స్థానిక నాయకులు, గూగూడు సర్పంచ్ రమణమ్మ, సర్వజన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మిద్దెల నరసింహులు, రైల్వే బోర్డు మెంబెర్ శివ ప్రసాద్, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పంటలకు భీమా చేయండి...

### రక్షణ కవచం పొందండి

### జిల్లా కలెక్టర్ డా.,శ్రీధర్ చెరుకూరి

కడప(విజయ సారథి):ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజనను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు.శుక్రవారం స్థానిక కలెక్టరెట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన నకు సంబంధించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మరియు భారత ప్రభుత్వం ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న రైతులు రుణాలు అందిపుచ్చుకోవాలని అన్నారు.పంటల భీమా పథకం ముఖ్య ఉద్దేశం.తుఫానులు, కరువు., అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం, వాతావరణ అంశాల ఆధారంగా సంబవించిన పంట నష్టాన్ని అంచనా వేసి భీమా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రిమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులు అందరూ ఈ భీమా పథకంలో చేరడానికి అర్హులన్నారు.ఎంపిక చేసిన పంటలకు, రైతువారీగా చెల్లించవసిన ప్రీమియం రేట్లు:× భీమా చేసిన మొత్తానికి 2%× వాణిజ్య, ఉద్యాన పంటలకు 5% వాస్తవంగా నోటిపై చేసిన ప్రిమియం శాతం ఇంకా తగ్గిన సందర్భంలో తగ్గిన మొత్తాన్ని చెల్లిస్తే సరిపోతుందన్నారు.వాస్తవ ప్రిమియంలో రైతు చెల్లించగా మిగిలిన మొత్తాన్ని భీమా కంపెనీలకు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు నేరుగా చెల్లిస్తాయన్నారు.×ఎలా దరఖాస్తు చేయాలి?×భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పంటల భీమా పథకాన్ని అందరికి వారి అవసరాల మేరకు ఐచ్ఛికంగా వర్తింపచేయడం జరుగు తునీదన్నారు. 1.బ్యాంకులద్వారా పంట ఋణం తీసుకున్న రైతులు: ఎంపిక చేసిన పంటలకు, పంట ఋణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు వారు ప్రిమియం వాసులు చేసిన భీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారన్నారు.ఒక వేళ ఏదైనా కారణాల వలన భీమా వద్దనుకుంటే, ప్రిమియం తగ్గింపు నిలిపి వేయమనే అభ్యర్థనను వ్రాత పురకంగా నిర్దేశిత గడువు లోగ బ్యాంకులో సమర్పించాలన్నారు.భీమా మంజూరైన సందర్భములో సంబంధిత బ్యాంకు ఋణ ఖాతాకు బ్యాంకు వారి ద్వారా పరిహారం చెల్లించబడుతుందన్నారు. 2,ఋణం తీసుకొని రైతులు:తమ సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ (ఊూఅ) లో/ సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్/ఖంఅూ/పోస్ట్ ఆఫీసుల ద్వారా వారి యెక్క ఆధార్, భూమి/కౌలు కార్డు, పంట వేసిన దృవ పత్రాన్ని, బ్యాంకు వివరాలకు సంబందించిన పత్రాలను సమర్పించి ఆన్ లైన్ ద్వారా ప్రిమియం చెల్లించి తక్షణ రసీదు పొందవచ్చునన్నారు.× నేషనల్ క్రాఫ్ ఇన్సూరెన్స్ ఫోర్టర్ (ఔఅఎఖ) ద్వారా నేరుగా వెబ్ సైట్/మొబైల్ యాప్ ద్వారా కూడా నమోదు కావచ్చునన్నారు.× ఋణం తీసుకొని రైతులు సూచించిన సేవింగ్స్ బ్యాంకు ఖాతాకు పరిహారం ఆన్ లైన్ ద్వారా జామచేయడం జరుగుతుందన్నారు. భీమా పరిహారం చెల్లించే విధానం ×దిగుబడి ఆధారిత పంటల విషయంలో పంట కోత ప్రయోగాల ద్వారా లెక్కించి వాస్తవ దిగుబడిని, గత ఏడు సంవత్సరాల దిగుబడి ఆధారంగా లెక్కించిన హామీ దిగుబడితో పోల్చి, వాస్తవ దిగుబడి తగ్గినప్పుడు సంబంధిత భీమా యూనిట్ కు నష్ట శాంత వర్తింప చేయబడుతుంది.×వాతావరణ ఆధారిత పంటల విషయంలో, వర్షపాతం, ఉష్ణోగ్రత,గాలి వేగం, సపేక్షఅర్ద్రత (ఖీవశ్రీజీబితిలవ ఊబీఎతిటతిబిఎ) వంటి వాతావరణ అంశాల ఆధారంగా పంట నష్టాన్ని అంచనా వేసి ఆయా మండలాల పరిధిలో భీమా లెక్కించి చెల్లించడం జరుతుందన్నారు. రైతు తీసుకోవలిసిన జాగ్రత్తలు × ఎటువంటి దళారులను/మధ్య వర్తులను నమ్మి మోసపోవద్దు.పంట వేసిన ధ్రువ పత్రం జారీ నిమిత్తం కూడా ఎటువంటి మొత్తాన్ని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందికి చెల్లించానవసరం లేదన్నారు.చివరి నిమిషం లో ఏర్పడే రద్దీ, అనూహ్యంగా తలెత్తే సాంకేతిక సమస్యలు దృష్టిలో ఉంచుకొని రైతులు గడువు తేదీ ముందుగానే తమ ప్రిమియం చెల్లింపు చేసి తగు రసీదు పొందగలరన్నారు.సరైన పత్రాలు సమర్పించి, ఆయా పత్రాలు సరిగా కనిపించి, చదవడానికి వీలుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి. తద్వారా దరఖాస్తులు వెంటనే ఆమోదం పొందుతాయన్నారు.ఒక వేళ భీమా ఒక వేళ భీమా కంపెనీ ఏమైనా అదనపు వివరాలు కోరినా సకాలంలో స్పందించి సరైన వివరణ ఇవ్వవలిసిందిగా ప్రార్ధన.భీమా చేసిన పంట వివరాలు ఈ–పంటలో సక్రమంగా నమోదు అయ్యాయో లేదో సరిచూసుకోండి. తద్వారా దరఖాస్తులపూర్తి ఆమోదం సులభంగా జరుగుతుంది.వాస్తవంగా పంటను సాగుచేసే సాగుదారినికి భీమా చేసుకునేఅవకాశం కల్పించి వారి పంటకు పెట్టుబడికిఆర్థిక భద్రత కల్పించబడుతుందన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com